# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,158 | పేజీలు -12 | సోమవారం - 06 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri




## పిక్చర్ అభీ బాకీ హై..

### సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్



- తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు
- తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు

## విజయ్ కొత్త అఫిడవిట్.. వెలుగులోకి రెండు కేసులు



చెన్నై: తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఎన్నికల సమరం జరగనుంది. అయితే ఇంతలో టీవీకే అధినేత విజయ్ సవరించిన అఫిడవిట్ సమర్పించడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. తొలిసారి దాఖలు చేసిన అఫిడవిట్‌లో ప్రస్తావించని రెండు కేసుల వివరాలను తాజాగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించిన కొత్త అఫిడవిట్‌లో ఆయన వెల్లడించారు. మార్చి 30న తొలి నామినేషన్ వేసిన విజయ్.. ఏప్రిల్ 3న నోటరీ చేయించి, ఏప్రిల్ 4న తన ప్రతినిధి ద్వారా సవరించిన అఫిడవిట్‌ను దాఖలు చేశారు. ఇందులో చెన్నై,

## మళ్లీ కృత్రిమ వర్షం.. సక్సెస్ అయ్యేనా?



ఢిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం కురిపించేందుకు రంగం సిద్ధం

'క్లౌడ్ సీడింగ్' ప్రయోగాలను నిర్వహించేందుకు ఐఐటీ కాన్పూర్ సన్నాహాలు చేస్తోంది

## లచ్చమ్మ కుంట చెరువు.. హైడ్రాకు హరీష్ సవాల్

- భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా
- హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోంది
- ఈ భూములపై హైడ్రా ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు
- ఈ నెల 7న ఈ భూములపై సుప్రీంకోర్టులో విచారణ



హైదరాబాద్: భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా అని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీష్ రావు. నాదర్‌గూల్ భూముల ఆక్రమణ వెనుక మంత్రి పొంగులేటి సభ్యులే ఉన్నారని ఆరోపించారు. హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో

# డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం

### రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు... శంకుస్థాపన చేసిన సీజేఐ

- జోన్-2లో నివాస భవనాలకు శంకుస్థాపన
- "కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది
- ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం
- "న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం






హైదరాబాద్: 2027 డిసెంబర్ నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. హైకోర్టు కొత్త భవన సముదాయ నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్టు చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-II నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గారు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి ఎస్ నరసింహ గారు, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారు,


## మహిళలకు భద్రత కేవలం పథకం కాదు.. ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత : రాహుల్ గాంధీ

మహిళా సమస్యలను ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం

దేశవ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదు"



## తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.

## తిరుమల కొండపై భక్తుల రద్దీ...

అమరావతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం నాడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు బారులు తీరాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, నిన్న శనివారం (ఏప్రిల్ 4) ఒక్కరోజే 80,841 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 33,559 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.45 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తూ, క్యూలైన్లలోని వారికి తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# చొరబాటుదారులకు మమతా బెనర్జీ మద్దతు


## - ప్రధాని మోదీ ధ్వజం

- రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయం
- అధికార పార్టీ దురాగతాలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం
- కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర భద్రతను పణంగా పెడుతున్నారు
- రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా భద్రత ఉంటుంది
- 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చొరబాటుదారులకు అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా మద్దతు తెలుపుతోందని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర భద్రతను పణంగా పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత కూచ్ బిహార్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన తొలి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. పోలింగ్ రోజున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, టీఎంసీ నాయకులు బెదిరింపులకు పాల్పడినా ఏమాత్రం

## జగన్ పేరు కూడా అలాంటిదే - మంత్రి కొలుసు పార్థసారథి



- "ఏ నాయకుడూ చేయలేని సాహసాన్ని చంద్రబాబు చేశారు
- జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యాడు
- 2019-24 మధ్య జగన్ చెప్పిన 'అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం

అమరావతి: "గ్రామాల్లో శుభకార్యాల సమయంలో అమంగళకరమైన పేర్లు పలకకూడదని ఒక సంప్రదాయం ఉంటుంది. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'జగన్' అనే పేరు కూడా అలాంటిదే" అంటూ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని, ఆయనొక అభివృద్ధి నిరోధక శక్తి అని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన కొత్త రాజధాని ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజల ముందు నవ్వులపాలయ్యారని, సొంత పార్టీ శ్రేణులే ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.

జగన్... రాష్ట్రానికి పట్టిన చీడ

రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యారని

## ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి



- సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?
- పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు
- అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు

# పిక్చర్ అభీ బాకీ హై..

## సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్

ఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడం లేదన్న ఆరోపణలను తిప్పికొడుతూ, తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ వీడియో క్లిప్‌ను పంచుకున్నారు. రాజ్యసభలో తాను పంజాబ్ సమస్యలపై మాట్లాడుతున్న దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. "రాఘవ్ చద్దా పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంలో విఫలమయ్యారని వీడియోలు విడుదల చేయమని ఒత్తిడికి గురైన నా సహచరులకు ఇది ఒక చిన్న ట్రైలర్ మాత్రమే... పిక్చర్ అభీ బాకీ హై" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పంజాబ్ తనకు కేవలం చర్చనీయాంశం కాదని, అది తన ఇల్లు, విధి, మట్టి, ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. ఇటీవల రాజ్యసభలో ఆప్ ఉప నేత పదవి నుంచి రాఘవ్ చద్దాను తొలగించిన తర్వాత ఈ వివాదం మొదలైంది. పార్టీలో కొందరు నేతలు ఆయనపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. దీనిపై చద్దా శనివారం స్పందిస్తూ, "నాపై మూడు ఆరోపణలు చేశారు. అందులో సున్నా శాతం నిజం ఉంది. నేను మౌనంగా ఉంటే, పదేపదే చెప్పే అబద్ధం కూడా నిజంలా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు. తనపై ఒక పక్కా ప్రణాళిక ప్రకారం, పథకం ప్రకారం ప్రచారం జరుగుతోందని చద్దా ఆరోపించారు. "నాపై ఒకే రకమైన ప్రశ్నలు, ఒకే రకమైన ఆరోపణలు వస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు, సమన్వయంతో చేస్తున్న దాడి" అని ఆయన ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పుడు తాను మద్దతు ఇవ్వలేదన్న వాదనను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది పూర్తిగా పచ్చి అబద్ధం. పార్లమెంటు చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. ఎవరైనా వాటిని తనిఖీ చేసి సమాధానం తెలుసుకోవచ్చు" అని ఆయన సవాల్ విసిరారు. తన పార్లమెంటరీ బాధ్యతలను విస్మరించారని పార్టీలోని ఒక వర్గం ఆరోపిస్తుండగా, తన దృష్టి మొత్తం పంజాబ్, దాని ప్రజల పైనే ఉందని, వారి సమస్యలను రాజ్యసభలో నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటానని చద్దా పునరుద్ఘాటించారు.

## విజయ్ కొత్త అఫిడవిట్.. వెలుగులోకి రెండు కేసులు

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ 4న తన ప్రతినిధి ద్వారా సవరించిన అఫిడవిట్‌ను దాఖలు చేశారు. ఇందులో చెన్నై, మదురైలకు చెందిన రెండు క్రిమినల్ కేసుల వివరాలను కొత్తగా చేర్చారు.

ఆ రెండు కేసులు ఇవే..

మొదటి ఎఫ్ఐఆర్ (74/2026) చెన్నైలోని పెరవళ్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మార్చి 30న ఎన్నికల ప్రచారంలో ప్రజాశాంతికి భంగం కలిగించారనేది ఆరోపణ. అయితే ఏప్రిల్ 2న సోషల్ మీడియా ద్వారానే ఈ కేసు గురించి తనకు తెలిసిందని విజయ్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రెండో ఎఫ్ఐఆర్ (108/2025) మదురై జిల్లా కూడకోవిల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. 2025 ఆగస్టు 21న జరిగిన పార్టీ సదస్సులో విజయ్ ర్యాంప్ వాక్ చేస్తుండగా, బౌన్సర్లు నెట్టివేయడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయనేది దీని సారాంశం. ఈ ఫిర్యాదుపై తనకు ఇంకా ఎలాంటి అధికారిక సమన్లు అందలేదని విజయ్ స్పష్టం చేశారు.

కోట్లలో ఆస్తులు.. పన్ను బకాయిలు..

క్రిమినల్ కేసుల జాబితా మారినా ఆస్తుల వివరాలు దాదాపు పాత అఫిడవిట్ మాదిరిగానే ఉన్నాయి. ఆయన చరాస్తుల విలువ గతంలో రూ.404.58 కోట్లు ఉండగా, అది కాస్తా రూ. 410.59 కోట్లకు పెరిగింది. ఇందులో రూ. 15 లక్షల విలువైన వెండి, రూ. 1.20 కోట్లకు పైగా విలువైన 883 గ్రాముల బంగారం ఉన్నాయి. నీలాంకరై, సాలిగ్రామంలోని వాణిజ్య, నివాస భవనాలతో కలుపుకుని ఆయన స్థిరాస్తుల విలువ రూ. 220.15 కోట్లు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయం రూ. 184.53 కోట్లుగా చూపించిన ఆయన.. సుమారు రూ. 3.44 కోట్ల ఆదాయపు పన్ను బకాయిల వివాదం అప్పీలు దశలో ఉన్నట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో విజయ్.. పెరంబూర్, తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానానికి (ఏప్రిల్ 2న దాఖలు) ఇచ్చిన వివరాలకు, తొలిసారి పెరంబూర్ స్థానానికి ఇచ్చిన వివరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, పెండింగ్ క్రిమినల్ కేసులన్నింటినీ బహిర్గతం చేయాలనే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విజయ్ ఈ కొత్త అఫిడవిట్‌ను దాఖలు చేసినట్లు సమాచారం.

## మళ్లీ కృత్రిమ వర్షం.. సక్సెస్ అయ్యేనా?

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం కురిపించేందుకు రంగం సిద్ధమవుతోంది. వాయు కాలుష్యాన్ని కట్టడి చేసే అత్యవసర చర్యల్లో భాగంగా, ఈ వేసవిలో (ఏప్రిల్ - జూన్ 2026 మధ్య) 'క్లౌడ్ సీడింగ్' ప్రయోగాలను నిర్వహించేందుకు ఐఐటీ కాన్పూర్ సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రయోగాల కోసం ఐఐటీ కాన్పూర్ ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అనుమతి కోరింది. అధికారిక ఆమోదం లభించిన వెంటనే ట్రయల్స్ ప్రారంభం కానున్నాయి. వాస్తవానికి ఢిల్లీ పర్యావరణ శాఖ, ఐఐటీ కాన్పూర్ మధ్య 2025 సెప్టెంబర్ 25న ఒక కీలక ఒప్పందం కుదిరింది. అందులో భాగంగానే గత ఏడాది అక్టోబర్‌లో రెండుసార్లు ప్రయోగాలు నిర్వహించినప్పటికీ నగరంలో వర్షం కురవలేదు. మేఘాల్లో తేమ శాతం తక్కువగా (కేవలం 15 నుంచి 20 శాతమే) ఉండటం కారణంగానే నాటి ప్రయోగాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదని ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. అయితే ఆ వైఫల్యం ద్వారా భవిష్యత్తు ప్రయోగాలకు పనికొచ్చే కీలక వాతావరణ పరిస్థితుల గురించి నేర్చుకున్నామని తెలిపింది.

క్లౌడ్ సీడింగ్ అంటే ఏంటి?

మేఘాల నుంచి వర్షం పడే అవకాశాలను కృత్రిమంగా పెంచే ప్రక్రియనే క్లౌడ్ సీడింగ్ అంటారు. విమానాల ద్వారా మేఘాల్లోకి సిల్వర్ అయోడైడ్, అయోడైజ్డ్ ఉప్పు, రాక్ సాల్ట్ వంటి రసాయనాలతో కూడిన ఫ్లేర్లను వదులుతారు. ఇవి మేఘాల్లో మంచు స్ఫటికాలు లేదా నీటి బిందువులు త్వరగా ఏర్పడేలా చేసి, వర్షం కురిసేలా చేస్తాయి. దీనివల్ల గాలిలోని కాలుష్య కణాలు కిందికి చేరి గాలి శుభ్రపడుతుంది. గత అక్టోబర్ ప్రయోగాల వల్ల వర్షం పడకపోయినా, లక్ష్యంగా ఎంచుకున్న ప్రాంతాల్లో కాలుష్య కారకాలు (పర్టిక్యులేట్ మ్యాటర్) తగ్గాయని ఢిల్లీ ప్రభుత్వం ఒక నివేదికలో పేర్కొంది. ఇటీవలే విడుదలైన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఢిల్లీ 2025-26' సైతం భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సహకారంతో మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, చేయబోయే ఈ ప్రయోగం సక్సెస్ అయి, ఢిల్లీవాసులకు కాలుష్యం నుంచి ఊరటనిస్తుందేమో వేచి చూడాలి.

## లచ్చమ్మ కుంట చెరువు.. హైడ్రాకు హరీష్ సవాల్

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'దళితుల భూములను కాంగ్రెస్ భక్షించే ప్రయత్నం జరుగుతోంది. నాదర్‌గూల్ భూముల కుంభకోణం జరిగింది. పేదల భూముల్లోకి వారిని పోకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. నాదర్‌గూల్ భూముల కోసం చాలా ఏళ్లుగా పోరాటం జరుగుతుంది. ఈ భూమి తనదేనని రాజ్ బహుదూర్ కోర్టులో పోరాటం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చడం జరిగింది. ప్రస్తుతం ఈ భూముల వ్యవహారం సుప్రీంకోర్టులో ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌లో ఈ ల్యాండ్ ప్రభుత్వ భూమిగా పేర్కొంది. ఈ భూములను కాపాడాల్సిన బాధ్యత ఆర్డీవోది. దీనిపై అక్కడి రైతులు రెవెన్యూ అధికారులకి, హైడ్రా కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా ఎందుకు స్పందించడం లేదు. నాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన భూమిని రేవంత్ రెడ్డి లాకుంటున్నారు. స్వయంగా రెవెన్యూ మంత్రే ఈ భూముల ఆక్రమణ వెనుక ఉంటే అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భూములను ఆక్రమిస్తే ఎవర్నీ వదలను అన్న సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈ భూములపై హైడ్రా ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు. లచ్చమ్మ కుంట చెరువును అక్కడ పెద్దలు ఆక్రమిస్తుంటే హైడ్రా కమిషనర్ ఏం చేస్తున్నారు?. చెరువులను కాపాడుతా అనే హైడ్రాకు కళ్లు కనబడటం లేదా?. హైడ్రా కమిషనర్‌కి సవాల్ చేస్తున్నా. రేపు హైడ్రా కమిషనర్ రావాలి లేదా మా ఎమ్మెల్యేలతో నేనే వెళ్తాను. మరోవైపు 80 ఎకరాల గుట్టలు మాయం చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. ఈ నెల 7న ఈ భూములపై సుప్రీంకోర్టులో విచారణ ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వారంలోనే ఈ భూమి కోహినూర్‌కి చెందింది అని బోర్డు పెట్టారు. శిల్పా ఇన్‌ఫ్రా పొంగులేటి కుమారుడిది. ఈ భూముల వెనుక పొంగులేటి కుటుంబ సభ్యులే ఉన్నారు అంటూ' వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధి గాథను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతర్జాతీయ వేదికపై పంచుకున్నారు. అమెరికా న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో పాల్గొన్న కేటీఆర్.. తెలంగాణ రాష్ట్ర పురోగతిపై తన అనుభవాలను పంచుకున్నారు. పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కేవలం పదేళ్లలోనే దేశానికి మార్గదర్శకంగా నిలచే స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఆయన వివరించారు.తెలంగాణ పర్యాటకం ఈ కాన్ఫరెన్స్‌లో వ్యాపారం, ఆవిష్కరణలు, భవిష్యత్ విధానాలపై లోతైన చర్చ జరిగిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలు, నిపుణులతో జరిగిన సంభాషణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి నమూనా అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు

# డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం

మొదటి పేజి తరువాయి




ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి ఎస్ నరసింహ గారు, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారు, జస్టిస్ ఎస్ వెంకటనారాయణ భట్టి గారు, జస్టిస్ అలోక్ ఆరాధే గారు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ గారితో పాటు ఇతర న్యాయకోవిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "2023 డిసెంబర్‌లో మా ప్రభుత్వం ఏర్పడినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయాల్లో హైకోర్టుకు కొత్త భవన సముదాయాన్ని నిర్మించాలన్న నిర్ణయం ఒకటి. అందుకోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించాం. భవనాల కోసం జోన్-1లో ఇప్పటికే ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రోజు జోన్-2లో నివాస భవనాలకు ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. వీటి నిర్మాణాలను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది" అని చెప్పారు. "న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం. ఇక్కడ నిర్మించబోయే భవనం దేశంలోనే అతిపెద్ద హైకోర్టు సముదాయాల్లో ఒకటిగా మాత్రమే కాకుండా, ఆధునికత, మౌలిక వసతుల పరంగా ఒక ప్రమాణంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర ఆధారపడి, గౌరవంతో పనిచేస్తాయి. సాధారణ పౌరుడు న్యాయం కోసం చివరగా ఆశ్రయించేది న్యాయస్థానాన్నే. అలాంటి న్యాయస్థానానికి కావలసిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జీవితంలో నాకు లభించిన ఒక గొప్ప అవకాశంగా భావిస్తా" అని అన్నారు. "కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది. ఇది పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వారికి వేదికగా నిలుస్తుంది. రాబోయే వంద సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు, అణగారిన వర్గాలు న్యాయం కోసం ఈ మందిరానికి వస్తారు. దేశంలో ఒక దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్ప విషయం. కానీ ఒక కోర్టు సముదాయం నిర్మించడమంటే, అందుకోసం ప్రత్యేకంగా ప్రాంగణం సృష్టించడమంటే, దీన్ని ప్రజలందరి కోసం నిర్మించే ఒక పవిత్ర ఆలయంగా భావిస్తా" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. "ఇదొక ప్రత్యేకమైన సందర్భం. భారతదేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా ఉంది. ఇలాంటి సందర్భం చాలా అరుదుగా వస్తుంది. దేశంలోనే అతిపెద్ద హైకోర్టు భవన సముదాయమే కాకుండా అత్యున్నత ప్రమాణాలు, మౌలిక సదుపాయాలతో నిర్మిస్తున్నాం. ఈ భవన సముదాయం కేవలం నిర్మాణం కాదు. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. అన్ని వ్యవస్థలు పరస్పర గౌరవంతో, సహకారంతో పనిచేయాలని మేం విశ్వసిస్తాం. న్యాయవ్యవస్థ పట్ల మా ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ఇస్తుంది. ఇది హైదరాబాద్‌కు ఒక సుదినం. వచ్చే శతాబ్దం కోసం ఒక అద్భుతమైన భవనాన్ని, ప్రజా జీవితానికి ఒక కీలకమైన స్థంభాన్ని నిర్మించడానికి ఒక అడుగు వేస్తున్న సందర్భం. న్యాయకోవిదులందరితో కలిసి ఇక్కడ ఉండటం అదృష్టంగా భావిస్తున్నా" అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

## ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి



అమరావతి: విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ప్రాంతాలను కలుపుతూ 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు. జగన్ ఇప్పుడు చెబుతున్నది కొత్త ఆలోచన కాదని, 11 సంవత్సరాల క్రితమే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమకు ఎవరూ అభివృద్ధి పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ఏ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్

2014లో రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రచించారని పట్టాభి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించి, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్డీఏ)ను ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు 8,350 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సీఆర్డీఏను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మచిలీపట్నం సమీపంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల నుంచి గుంటూరు దాటి ఎడ్లపాడు వరకు సీఆర్డీఏ పరిధి విస్తరించి ఉందని, ఈ మ్యాప్ చూస్తే చంద్రబాబు దార్శనికత ఏమిటో అర్థమవుతుందని అన్నారు. "ఇప్పుడు జగన్ గారు చెబుతున్న గ్రోత్ కారిడార్ ఆలోచన 2015 సెప్టెంబర్ 22న జారీ చేసిన జీవో నంబర్ 207లోనే ఉంది. మచిలీపట్నం నుంచి ఎడ్లపాడు వరకు ఉన్న ప్రాంతమంతా అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు నాటి ప్రణాళిక" అని పట్టాభి పేర్కొన్నారు.

సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?

ఈ ప్రాంతంపై ఇప్పుడు కొత్తగా ప్రేమ చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి, 2020లో ఇదే సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ఎందుకు ప్రయత్నించారని పట్టాభి ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని చూసింది నిజం కాదా అని నిలదీశారు. "ఒకవైపు హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ, ఔటర్ రింగ్ రోడ్డుతో చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసు. అదే తరహా విజన్‌తో ఏపీలో సీఆర్డీఏను ఏర్పాటు చేస్తే, దాన్ని నాశనం చేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పుడు ఓటమి తర్వాత మళ్లీ ఈ ప్రాంతంపై ప్రేమ నటిస్తున్నారు" అని ఆయన విమర్శించారు.

బిల్లు వేరు.. తీర్మానం వేరు

అమరావతి రాజధానిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కౌన్సిల్‌కు ఎందుకు పంపలేదని వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పట్టాభి ఆరోపించారు. బిల్లుకు, తీర్మానానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. "బిల్లు అనేది చట్టరూపం దాల్చాలంటే ఉభయ సభల ఆమోదం తప్పనిసరి. కానీ, తీర్మానం (రెజల్యూషన్) అనేది కేవలం ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరచడం కోసం చేసేది. కేంద్ర ప్రభుత్వం ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపమని కోరింది. అందుకే అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆ తర్వాత కేంద్రం పార్లమెంటులో బిల్లు పెట్టి ఉభయ సభల్లో ఆమోదింపజేసింది. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల అంశం 'బిల్లు' కాబట్టే కౌన్సిల్‌కు వెళ్లింది. కానీ ఇది కేవలం 'తీర్మానం' మాత్రమే," అని ఆయన స్పష్టం చేశారు.

పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు

జగన్మోహన్ రెడ్డి ఎన్ని మాట్లాడినా అమరావతి అభివృద్ధిని ఆపడం ఎవరివల్లా కాదని పట్టాభి అన్నారు. పార్లమెంటులో ఆమోదం పొందిన చట్టాన్ని ఒక రాష్ట్ర అసెంబ్లీ మార్చలేదన్న కనీస అవగాహన లేకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి పనులు వేగంగా ముందుకు సాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సీఎం సమీక్షలు నిర్వహించి పనులకు టార్గెట్లు నిర్దేశించారని, త్వరలోనే రాజధానిలో భవనాలు వేగంగా పైకి లేస్తాయని అన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

కూటమి ప్రభుత్వం కేవలం అమరావతికే పరిమితం కాదని, ఉత్తరాంధ్ర, రాయలసీమతో సహా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని పట్టాభి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఆర్సెలార్ మిట్టల్, అదానీ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, రాయలసీమకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కూడా చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. నారా లోకేష్ లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## జగన్ పేరు కూడా అలాంటిదే - మంత్రి కొలుసు పార్థసారథి

మొదటి పేజి తరువాయి



రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా అమరావతికి మద్దతు తెలిపితే, ఒక్క వైసీపీ మాత్రమే పార్లమెంటులో వాకౌట్ చేసి రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టిందని గుర్తుచేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన రాజధాని విషయంలో జగన్ వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని విమర్శించారు. ఆయన పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు చీకటి రోజులను చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వికేంద్రీకరణ పేరుతో చారిత్రక తప్పిదం

2019-24 మధ్య జగన్ చెప్పిన 'అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం చేశారు. "అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి రాగానే మాట మార్చారు. సూట్‌కేసు రాజకీయాలు చేస్తూ రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారు. ప్రజలు ఈ నాటకాన్ని గమనించి, మూడు రాజధానుల ఆలోచనను ఛీత్కరించి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకుండా తన ఆలోచనలనే రుద్దే నియంతలా జగన్ వ్యవహరించారని మండిపడ్డారు. రాజధాని పేరును 'మావిగన్'గా మార్చాలని చూడటం ఆయన 'తుగ్లక్' పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

అమరావతి.. ఐదు కోట్ల మంది ఆత్మగౌరవం

విభజనతో నష్టపోయిన ఆంధ్రులకు అమరావతి ఒక ఆత్మగౌరవ ప్రతీక అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. "ఏ నాయకుడూ చేయలేని సాహసాన్ని చంద్రబాబు చేశారు. ఆయన ఒక్క పిలుపుతో రైతులు 34,000 ఎకరాల విలువైన భూములను రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి ఒక 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్'. ఈ రోజు హైదరాబాద్ తెలంగాణకు లక్షల కోట్ల ఆదాయాన్ని అందిస్తోంది. అదే స్థాయిలో అమరావతి అభివృద్ధి చెందితే, ఏటా వచ్చే 4-5 లక్షల కోట్ల ఆదాయంతో రాష్ట్రంలోని ప్రతీ మూలను అభివృద్ధి చేయవచ్చు" అని వివరించారు. అమరావతిలో పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఆయన స్పష్టం చేశారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

గత 20 నెలల కూటమి పాలనలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టిందని పార్థసారథి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం సాధించలేకపోయిన వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులను సాధించి ప్రజా సంక్షేమానికి వినియోగిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించి సమగ్రాభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నూలుకు కారిడార్, ప్రకాశం-నెల్లూరు జిల్లాల్లో పోర్టులు, రిఫైనరీ, విశాఖను డేటా సెంటర్, సాఫ్ట్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. "పెట్టుబడిదారులు వసతులు, కనెక్టివిటీ ఉన్న చోటుకే వస్తారు. జగన్‌లా 'చెట్టు కింద కూర్చుని చర్చలు జరపండి' అంటే ఎవరూ రారు" అని ఆయన ఎద్దేవా చేశారు. అప్పులు తెచ్చినా, సంపద సృష్టించి వాటిని తీర్చే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందని, జగన్ ఇప్పటికైనా అబద్ధాలు మాని వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు.

## మహిళలకు భద్రత కేవలం పథకం కాదు.. ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : "మహిళలకు భద్రత కేవలం పథకం మాత్రమే కాదు, అది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత" అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తెలిపారు. మహిళా సమస్యలను ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసకు గురైన మహిళలకు అండగా నిలిచే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన 'వన్ స్టాప్ సెంటర్ల (ఒఎస్‌సిఎస్)'కు సంబంధించిన సమస్యల పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆదివారం సోషల్‌మీడియా పోస్టులో పేర్కొన్నారు. "ఒక మహిళ హింస నుండి రక్షణ కోసం వన్‌స్టాప్ సెంటర్ (ఒఎస్‌సి)కి చేరుకున్నప్పుడు.. ఆ మహిళలకు ఎందుకు సహాయం లభించడం లేదు. ఎందుకు ఆసంస్థ తలుపులకు తాళాలు కనిపిస్తున్నాయి. సిబ్బంది కొరత ఎందుకు ఉంది. దేశవ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదు" అని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పరిస్థితి సంతృప్తికరంగా ఉందని ప్రకటిస్తోందని, ఒక వేళ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటే ఒఎస్‌సిలకు సంబంధించి ఇన్ని సమస్యలు ఉన్నట్లు నివేదికలు ఎందుకు వెలుగులోకి వస్తున్నాయని కేంద్రాన్ని నిలదీశారు. భద్రత అనేది ప్రాధాన్యత అయినట్లైతే, ప్రతి ఐదుగురు మహిళల్లో ముగ్గురికి ఎందుకు సాయం ఇంకా అందడం లేదనది ప్రశ్నించారు. మహిళా,శిశుసంక్షేమ శాఖకు కేటాయించిన ప్రతి రూ.100లో కేవలం 60పైసలు మాత్రమే ఒఎస్‌సిల కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు. మార్చి 27న లోక్‌సభలో నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో రాహుల్ గాంధీ ఈ ప్రశ్నలను అడిగారు. " ఒఎస్‌సీలు తాళం వేసి ఉన్నాయా, పనిచేయడం లేదా నిర్దేశించిన విధంగా 24 గంటలూ పనిచేయడంలో విఫలమవుతున్నాయా, విఫలమైతే వాటి వివరాలు తెలియజేయాలి. గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా, సంవత్సరాల వారీగా ఒఎస్‌సిలలో సహాయం, ఆశ్రయం పొందిన మహిళల సంఖ్య, అలాగే నమోదైన కేసుల సంఖ్యను తెలపాలని కోరారు". ఈ ప్రశ్నకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. "ఒఎస్‌సి అనేది 'మిషన్ శక్తి' కింద ఉన్న 'సంబల్' విభాగంలో ఒక భాగమని, ఇది ప్రైవేట్ మరియు పబ్లిక్ ప్రదేశాలలో హింసకు గురైన, ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు సమగ్రమైన, తక్షణ మద్దతును అందిస్తుంది. ఇది అవసరమైన మహిళలకు వైద్య సహాయం, న్యాయ సహాయం, సలహా, తాత్కాలిక ఆశ్రయం, పోలీసు సహాయం,మానసిక-సామాజిక కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తుంది. ఒఎస్‌సి ప్రారంభమైనప్పటి నుండి, అంటే 2015 ఏప్రిల్ 1 నుండి డిసెంబర్ 31 వరకు దేశంలో 13.37 లక్షలకు పైగా మహిళలు సహాయం పొందారు" అని ఆమె పేర్కొన్నారు.

## చొరబాటుదారులకు మమతా బెనర్జీ మద్దతు

మొదటి పేజి తరువాయి

పోలింగ్ రోజున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, టీఎంసీ నాయకులు బెదిరింపులకు పాల్పడినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన తీసుకురావడానికి ప్రజలంతా బీజేపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. బెంగాల్ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న ఈ అవినీతి ప్రభుత్వాన్ని శాశ్వతంగా సాగనంపే సమయం ఆసన్నమైందని ప్రధాని మోడీ ప్రజలకు స్పష్టం చేశారు. టీఎంసీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను కనీసం లెక్కచేయడం లేదని ప్రధాని మోడీ మండిపడ్డారు. మాల్దాలో రెండు మూడు రోజుల క్రితం జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. స్వయంగా న్యాయమూర్తులను, న్యాయాధికారులను కొందరు వ్యక్తులు బందీలుగా పట్టుకోవడం దేశవ్యాప్తంగా ఉన్న పౌరులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వ్యవస్థపైనా ఈ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని, ఇది అత్యంత దారుణమైన పాలన అని మోడీ విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా భద్రత ఉంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. మాల్దాలో జరిగిన దాడి కేవలం ఒక అహంకార పూరిత చర్య మాత్రమే కాదని, ఇది పూర్తిగా టీఎంసీ ప్రభుత్వ మద్దతుతో నడుస్తున్న జంగిల్ రాజ్ అని మోడీ దుయ్యబట్టారు. న్యాయస్థానాలు, రాజ్యాంగ ప్రక్రియలు కూడా సురక్షితంగా లేని ఇలాంటి వ్యవస్థను ఏమాత్రం సహించకూడదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, గుండాలు ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారని ఆరోపించారు. టీఎంసీ అరాచకాల వల్ల బెంగాల్‌లో సాధారణ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కరువైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కూచ్ బిహార్‌లోని రాస్ మేలా మైదానంలో ప్రధాని మోడీ భారీ బహిరంగ సభ నిర్వహించడం ఇది నాలుగోసారి. గతంలో 2019, 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో, 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఆయన ఇక్కడే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పుడు 2026 అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన తర్వాత మోడీ పాల్గొన్న తొలి సభ కావడంతో దీనికి ఎంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, అధికార పార్టీ దురాగతాలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు.

## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!



మొదటి పేజి తరువాయి

దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

## హరిత విప్లవం అమలులో నాటి కేంద్ర మంత్రి బాబుజగజీవన్ రాం పాత్ర ఎనలేనిది -అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సి హెచ్ విద్యా సాగర్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్. జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్ బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు. ఆయనతోపాటు విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ భారతదేశంలో హరిత విప్లవం అమలులో నాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. బంగ్లాదేశ్ ఏర్పాటు లో నాటి రక్షణ శాఖ మంత్రిగా కీలక భూమిక నిర్వహించారని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ పీఠం బీజేపీ సొంతం.

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠకు తెరపడింది.

ఆ పీఠాన్ని బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ కైవసం చేసుకుంది.




నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 5. (లోకల్ గైడ్):నిర్మల్ / ఖానాపూర్: నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠకు నేడు తెరపడింది. ఖానాపూర్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ కైవసం చేసుకుంది. చైర్ పర్సన్ గా అంకం మౌనిక ఎన్నికయ్యారు. మొత్తం 12 వార్డులుండగా.. బీఆర్ఎస్ 4, బీజేపీ 4, కాంగ్రెస్ 3, ఇండిపెండెంట్ 1 స్థానాల్లో గెలిచాయి. ఎమ్మెల్యే వెడ్మబొజ్జు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఉండటంతో కాంగ్రెస్ బలం నాలుగుకి చేరింది. అనూహ్యంగా బీఆర్ఎస్..బీజేపీకి మద్దతివ్వడంతో ఖానాపూర్ చైర్మన్ పీఠం ఆ పార్టీ సొంతమైంది.నిన్నటి వరకూ ఖానా పూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వ్యవహారం తీవ్ర ఉత్కంఠ రేపింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో.. అటు అధికార కాంగ్రెస్, ఇటు విపక్షాలు చాలా వ్యూహాలురచించాయి. శనివారమే ఈ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కావాల్సి ఉండగా.. పార్టీల సభ్యుల మధ్య చిన్న వివాదం రేగింది. దీంతో అధికారులు ఎన్నికను నేటికి వాయిదా వేశారు.

## పెద్దగుండ్ల తాండలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ



మిడ్జిల్ ఏప్రిల్ 5(లోకల్ గైడ్ ):పెద్దగుండ్ల తాండ గ్రామపంచాయతీలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శైలజ, గ్రామ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్, ఉప సర్పంచ్ ఆంగోత్ శ్రీను నాయక్, వార్డ్ సభ్యులు భాస్కర్, రాజశేఖర్, ఉన్ని, గోరి, రంగమ్మలతో పాటు శ్రీను, వశ్య, గోప్య, బిచ్చాని తదితర గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించడంతో పాటు, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం స్థాపనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. చివరగా పాల్గొన్న వారికి స్వీట్లు పంచి, కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## మాణిక్య నగర్ శివాలయం పంతులు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05( లోకల్ గైడ్ ప్రతినిధి)131డివిజన్ మాణిక్యనగర్, శివాలయం పంతులు కుమారుని వివాహ వేడుకల్లో శంబిపూర్ రాజన్న, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ హాజరైదంపతులనుఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో జాలిగం రాకేష్ఉద్యమకారులు/బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అభిమానులు బంధుమిత్రులు స్నేహితులకు ఈ వేడుకలలో పాల్గొని వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి) ఈరోజు 132- జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారితో కలిసి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అణగారిన వర్గాల అభివృద్ధి లేకుండా దేశం ముందుకు సాగదని తెలియజేస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీడబ్ల్యూఏ సొసైటీ ప్రెసిడెంట్ జి.బలరాం, ప్రధాన కార్యదర్శి బి. బాల్ రాజ్, కోశాధికారి పరమేష్, సభ్యులుకృష్ణ,యాదయ్య,మల్లేష్, శ్రీనివాస్, పోచయ్య, రమేష్, శేష కుమార్, జి. రాకేష్ కుమార్, మధుసూదన్, మురళీ, మనోహర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, నార్లకంటి కుమార్, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ, అరుణా రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా .జాలిగం రాకేష్ఉద్యమకారులు/బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ పాల్గొని బాబు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు

## భారతజాతి గర్వించదగ్గ మహనీయుడు జగ్జీవన్ రావు

బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చన బోయిన అశోక్ కుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 5 ( లోకల్ గైడ్)భారతదేశంలో గర్వించదగిన మహనీయుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,బాబు జగ్జీవన్ రావుని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్ కొనియాడారు.బాబు జగ్జీవన్ రావు గారి 119వ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్ , సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు హాజరై బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు గారు భారత రాజకీయాల్లో అగ్రగామిగా నిలిచి, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని సమానంగా చూడాలని ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే, ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకత, న్యాయపరమైన ఆలోచనలతో ముందుకు సాగిన ఆయన వ్యక్తిత్వం న్యాయవాదులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం నిలబెట్టే బాధ్యత న్యాయవాదులపై ఉందని, బాబు జగ్జీవన్ రావు ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షురాలు నూకల సంధ్యారాణి, బార్ అసోసియేషన్ గేమ్స్ సెక్రటరీ ఎన్.ప్రసన్నకుమార్, సభ్యులు సుమశ్రీ, పి.సైదులు, న్యాయవాదులు గిరి లింగయ్య గౌడ్, మంద నగేష్,బ్రహ్మాచారి, బోనగిరి రవి,పెరుమల్ల శేఖర్, రాంప్రసాద్, వంశీకృష్ణ,బర్రె సైదులు, చక్రవర్తి, అఫ్రోజ్ పలువురు సీనియర్, జూనియర్ , మహిళా న్యాయవాదులు పాల్గొని బాబు జగ్జీవన్ రావు గారి సేవలను స్మరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ దివ్య నాగ సాయిబాబా ఆలయ10వ వార్షికోత్సవ వేడుకలుహాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)131 డివిజన్ పద్మ నగర్ ఫేస్ -2 శ్రీ దివ్య నాగ సాయి బాబా ఆలయ 10 వ వార్షికోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచానికి ముప్పు.. జియోపొలిటికల్ పరిస్థితులపై ఆందోళన



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇరాన్- ఇజ్రాయిల్- అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచానికి ముప్పుగా మారుతున్నాయని వక్తలు హెచ్చరించారు. పురానీ హవేలీలోని డాన్ హైస్కూల్ ఆడిటోరియంలో 'ఇరాన్ యుద్ధంప్రస్తుత జియోపొలిటికల్ పరిస్థితులు' సదస్సు నిర్వహించారు. డాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఫజల్ ఉర్ రెహ్మాన్ ఖుర్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు మౌలానా తఖీ రజా ఆబిది, ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఇస్లాముద్దీన్ ముజాహిద్, సీనియర్ జర్నలిస్టులు షజీయుల్లా ఫిరాసత్, హుసాముద్దీన్ మతీన్, ఖారి మిన్హాజీ, సయ్యద్ బాఖర్ తదితరులు పాల్గొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన, రిపబ్లికన్ పార్టీ నిర్ణయాలు ప్రస్తుత పరిస్థితులకు కారణమని అభిప్రాయపడ్డారు. ఇరాన్ రెండు శక్తివంతమైన దేశాలతో పోరాట పరిస్థితులలో ఉందని, భవిష్యత్తులో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. పాలస్తీనాలోని గాజాలో కొనసాగుతున్న గాజా కాన్ ఫ్లిక్ట్ పై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ, యుద్ధం తీవ్రరూపం దాల్చితే మూడో ప్రపంచ యుద్ధం ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యాసంస్థలపై దాడులు మానవత్వానికి విరుద్ధమని, ముస్లింలను ఉగ్రవాదంతో అనుసంధానం చేయడం తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. ప్రపంచ శాంతి కోసం అన్ని దేశాలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

-అర్పించిన ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, గోదావరి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను ప్రజలలో పెంపొందించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎం సి డబ్ల్యూ సొసైటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు. అన్నదాన కార్యక్రమాలకు 11 వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేసిన జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 ( లోకల్ గైడ్ ప్రతినిధి)132 డివిజన్ కుత్బుల్లాపూర్ సర్కిల్లో నిర్వహిస్తున్న బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం కోసం 11,000/- రూపాయలని కమిటీ సభ్యులకి అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ బలరాం, జనరల్ సెక్రెటరీ బాలరాజ్, కోశాధికారి పరమేష్, గౌరవ అడ్వైజర్స్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా 11000 రూపాయలు కమిటీ వారికి అందించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు

## మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

-చందానగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న మిర్యాల ప్రీతమ్

-కార్పొరేటర్ గా ప్రజల మద్దతు కోరుతూ పిలుపు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అత్యంత పేదరికంలో జన్మించి, అకుంఠిత దీక్షతో దేశంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ నుండి కార్పొరేటర్గా పోటీ చేస్తున్న యువ నాయకుడు మిర్యాల ప్రీతమ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అపారమని, ముఖ్యంగా కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం సంక్షేమ రాజ్య స్థాపన కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ స్పూర్తితో ప్రజల సేవలో ముందుకు సాగుతున్న తాను, రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో చందానగర్ డివిజన్ ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని అభివృద్ధి దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. మిర్యాల ప్రీతమ్ను ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మిర్యాల ప్రీతమ్ సామాజిక న్యాయం, సంక్షేమ విధానాల పట్ల తన కట్టుబాటును వ్యక్తం చేశారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి.. బిఆర్ఎస్ నేతల ఘన నివాళులు

-సమానత్వానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్..మారబోయిన రవి యాదవ్

-అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైన మహానేతకు నివాళి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు మాట్లాడుతూ..డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన సేవలు చిరస్మరణీయం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్రతో పాటు, స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. బిఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి మూడు డివిజన్ల ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. వారి సేవలను స్మరించుకుంటూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## బాబు జగ్జీవన్రామ్ జీవితం అనుసరణీయం : రతంగ్



నారాయణపేట ఏప్రిల్ 5: (లోకల్ గైడ్): భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం అనుసరణీయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి అన్నారు.ఆదివారం బిజెపి నాయకులు బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని అన్నారు.విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలం దించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరు వలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్,వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలరులు సత్య రఘుపాల్,కే.ప్రభాకర్,రాఘవేంద్ర,లక్ష్మప్ప,నాగమ్మ,సౌజన్య,బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్



నారాయణపేట ఏప్రిల్ 5:(లోకల్ గైడ్):భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతవాది బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జాగ్జీవన్ చిన్ననాటి నుంచే సామాజిక అసమాన తలపై పోరాటం చేశారని.స్వాతంత్ర్యం తరువాత కేంద్ర మంత్రిగా పలు కీలక పదవు లు నిర్వహిస్తూ దేశ అభివృ ద్ధికి విశేషంగా సేవలందించా రని పేర్కొన్నారు. ముఖ్యం గా వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో ఆయన చేసిన సంస్కరణలు దేశానికి మేలు చేశాయనీ అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన ఆయనను "బాబు జీ" అని ప్రజలు ప్రేమతో పిలిచేవారని నేతలు పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, ప్రజాసేవ అనే విలువలను ఆయన తన జీవితంతో చాటిచెప్పారని కొనియా డారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆశప్ప,విజయ్ కుమార్,కృష్ణ,శరణప్ప,రాజు,లక్ష్మణ్,బాబు,లింగరాజు, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్జీవన్ రాం జీవితం ఆదర్శం



నారాయణపేట ఏప్రిల్ 5:(లోకల్ గైడ్):నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా పాఠ శాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు మధుసూదన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అని అన్నారు.ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ మంగళ లక్ష్మణ్ శశిరేఖశిరీష నిర్మల శ్రీదేవి నరసింహులు నరసింహ రఘురాంరెడ్డి మాణిక్య మరియు వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్).డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కాలేజీ పక్కన ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించుకుంటూ స్మరించుకోవడం జరిగింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూడాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ స్వాతంత్ర ఉద్యమంలో పార్లమెంటేరియ ఉత్తమ పార్లమెంటు , రక్షణ శాఖ మంత్రివర్యులుగా టెలికామ్యూనికేషన్ మంత్రివర్యులుగా పోస్టల్ డిపార్ట్మెంట్ మంత్రి గా ఎన్నో పదవులు నుంచి ఉప ప్రధాని వారికి ఎదిగినటువంటి నాయకుడు ప్రధాని కావడానికి అన్ని అర్హతలు ఉన్న కేవలం దళిత వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లనే ప్రధాని పదవిని కోల్పోవడం జరిగింది .ఇప్పటికైనా దళిత బహుజన చైతన్యమై రాజ్యాధికార దిశగా పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల్లా విజయ్ కుమార్ ఎస్సీ సంఘాల రాష్ట్ర నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు రవి నాయక్ పోప జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్).బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నగరంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద, ఎన్జీ కాలేజీ వద్ద గల వారి విగ్రహాలకు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని.. ముఖ్యంగా నేటి యువత వారి అడుగుజాడల్లో నడిచి సమాజ శ్రేయస్సు కు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి , కార్పొరేటర్లు దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా,... బొజ్జ వెంకన్న కందుల లక్ష్మయ్య, పెరిక కరణ్ జయరాజ్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి బి పంగి యాదయ్య, సింగం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు



## ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి.

చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక.



నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 5 (లోకల్ గైడ్): ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తు ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్ గా సిఎం విచారకరం.

టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 5 .(లోకల్ గైడ్). ఒక గ్లోబల్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరైన గౌరవ ముఖ్య మంత్రి ప్రభుత్వ పాఠశాలల పట్ల చేసిన వ్యాఖ్యలు ఆయనను కార్పొరేట్ విద్యా వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిరూపిస్తున్నాయని టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విమర్శించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకేవిధంగా ఉన్నాయని అసర్, న్యాస్ ఇలాంటి తదితర స్వచ్ఛంద సంస్థల సర్వేలలో తేటతెల్లమైంది, కానీ ఆ విషయాన్ని విస్మరించి కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే అభ్యసనా సామర్థ్యాలు లోపించాయని ముఖ్యమంత్రి మాట్లాడడం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడానికే దోహదం చేస్తాయని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి ఒక కార్పొరేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరు కావడమే సమంజసంగా లేదు. అది కూడా ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్పొరేట్ వ్యాపారాన్ని సమర్థిస్తూ, అక్కడ ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిపై ఖర్చు ఎక్కువగా అవుతున్నట్లు పేర్కొనడమంటే పరోక్షంగా విద్యా ప్రైవేటీకరణను, కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించడంగానే భావించాలి. ప్రభుత్వ విద్యను కించపరిచేలా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేరు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లాంటి లోపాలను సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయం. 15% బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో విడత బడ్జెట్ లో కూడా 8.22% దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస్ చారి, పెరుమాళ్ళ వెంకటేశం ఒక ప్రకటన తెలిపారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

ప్రశాంతంగా ముగిసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్వీయ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా ముగిసిన ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలు

ప్రత్యేక ఆకర్షణగా శివంగి మహిళా టీం

నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 . (లోకల్ గైడ్):ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయి. ఈరోజు ఉదయమే జిల్లా ఎస్పీ ఖానాపూర్ మున్సిపాలిటీ వద్దకు చేరుకొని, ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగేలా దగ్గరుండి పర్యవేక్షించారు.ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయబడింది. అంతేకాకుండా పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి ప్రజల్లో నమ్మకం కల్పించారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు చర్యలు అమలు చేశారు.అదనపు బలగాలను మోహరించి, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించడంతో పాటు, ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి ఎన్నికను సజావుగా నిర్వహించేలా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ దగ్గరుండి పర్యవేక్షించారు.ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన శివంగి మహిళా టీం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రమశిక్షణ, ధైర్యం, విధుల్లో అప్రమత్తంగా పనిచేసి ముఖ్య ప్రదేశాల్లో పహారా కాస్తూ, శాంతిభద్రతలు భంగం కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించింది.ఈ ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి,నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్. ఐ రామ్ నిరంజన్ రావ్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది ఉన్నారు.

## సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5. (లోకల్ గైడ్).డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతినీ పురస్కరించుకుని నల్గొండలోని ఎన్. జీ. కాలేజ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి , ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ సమానత్వం, సాధికారత, సామాజిక న్యాయం కోసం డా.బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని తెలిపారు. చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల సత్యనారాయణ, నర్సింగ్ కోటయ్య, దేవరకొండ యాదగిరి, కన్జెర శ్రీను, నాగుల జ్యోతి, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం విద్యుత్ శాఖ.ఎన్పీడీసీఎల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావు జయంతి.




ఖమ్మం :లోకల్ గైడ్ :ఈరోజు ఖమ్మం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావు జయంతి 119వ కార్యక్రమ సందర్భముగా సూపరిండెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాస చారి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం దేశ ఉప ప్రధానిగా పనిచేసి అనేక సంస్కరణలు తెచ్చి భారతదేశ అభివృద్ధిలో వారు అనేక మార్పులు చేసి అందరికీ మార్గా దర్శనము వహించినారు అని తెలియపరిచినారు .ఈ కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ బాబురావు ,డి ఈ విజిలెన్స్ వెంకటేశ్వరరావు, ఏవో మురళి ,ఏ ఏ ఓ సీతారామ గోపాల్ ,ఎం ప్రసాద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ పట్టణంలోని కాలనీలో సిపిఐ ఇంటింటి ప్రచారం..




నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 5. (లోకల్ గైడ్): నిర్మల్ పట్టణం లోని బుధవార్పేట్ వార్డ్లో ని ఎస్ సీ కాలనీ లో సిపిఐ ఇంటింటి ప్రజరం జరిగింది. ఈ కార్యక్రమం లో కామ్రేడ్ ఎస్ విలాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముఖ్య అతిధి స్రం హాజయినారు 75 కుటుంబాలను వ్యక్తులను కలసి సిపిఐ చరిత్ర గురించి పోరాటాల గురించి తెలియచేసినారు. సిపిఐ కి మద్దత్తు ఇవ్వాలని, ఆర్థికంగా సహాయ పడాలని. కోరినారు. కామ్రేడర్ భూక్యా రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి వార్డ్ లోని సమస్యలు తెలుసుకొని వారితో పరిష్కారం కై పోరాడాలని అన్నారు.. కార్మికులకు సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. ఈ సిపిఐ ఇంటింటికి కార్యక్రమము నిర్మల్ పట్టణములో మొదటి విడత 06 వార్డులలో 500 ఇంటి సభ్యులను కలసి సభత్వం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో కామ్రేడ్ కోట్ల నారాయణ, సిపిఐ పట్టణ నాయకులు, ఇన్సూూ జిల్లా కన్వీనర్ దుర్గే అనంతపురం రావు లు, గంగామణి, ఛండాలంగా ముత్తా, ఛండాలంగా శాంత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్ ప్రశాంతంగా ముగిసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్వీయ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా ముగిసిన ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రత్యేక ఆకర్షణగా శివంగి మహిళా టీం



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 . (లోకల్ గైడ్):ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయి. ఈరోజు ఉదయమే జిల్లా ఎస్పీ ఖానాపూర్ మున్సిపాలిటీ వద్దకు చేరుకొని, ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగేలా దగ్గరుండి పర్యవేక్షించారు ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయబడింది. అంతేకాకుండా పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి ప్రజల్లో



నమ్మకం కల్పించారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు చర్యలు అమలు చేశారు.అదనపు బలగాలను మోహరించి, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించడంతో పాటు, ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి ఎన్నికను సజావుగా నిర్వహించేలా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ దగ్గరుండి పర్యవేక్షించారు.ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన శివంగి మహిళా టీం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రమశిక్షణ, ధైర్యం, విధుల్లో అప్రమత్తంగా పనిచేసి ముఖ్య ప్రదేశాల్లో పహారా కాస్తూ, శాంతిభద్రతలు భంగం కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించింది.ఈ ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి,నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్. ఐ రామ్ నిరంజన్ రావ్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది ఉన్నారు.

## దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఖమ్మం జిల్లా డీసీపీ శ్రీ రామానుజం

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్నటీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు



ఖమ్మం :లోకల్ గైడ్ :డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో గల స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ ప్రాంగణంలో వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా డీసీపీ శ్రీ బొజ్జ రామానుజన్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా డీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని నివాళులర్పిచ్చి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దళిత బహుజనుల బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వారు భారత దేశ ఉప ప్రధానిగా న్యాయ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు సుదీర్ఘ కాలం రాజకీయాల్లో పదవులును అవరోధించిన మహానుభావుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారిని వారి యొక్క సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారి యొక్క ఆశయాలను దళిత బహుజన వర్గాలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ నగర అధ్యక్ష కార్యదర్శులు కుక్కల రామకృష్ణ ఆర్కే పైడిముక్కల విజయ్ జంగం నగేష్ కుమార్ కాంపాటి ఉపేందర్ కాంపాటి సాయి కొండపల్లి మధు కురసం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు


## జి ఎం ఆర్ ను సన్మానించిన బార్ సభ్యులు



నారాయణపేట ఏప్రిల్ 5(లోకల్ గైడ్):: న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కు విశేషంగా కృషి చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులంతా శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ చట్టం కోసం పునాది నారాయణ పేట బార్ అసోసియేషన్ ధర్నా స్థలి దగ్గర నే మొదలయ్యి చట్టం గా మారింది అని గుర్తు చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నారా యణపేట బార్ అసోసియే షన్ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలియజేశారు.

## ఓటమి ఎరుగని ధీరుడు బాబూ జగ్జీవనుడు

సర్వ హక్కులను కల్పించింది అంబేద్కర్ ఐతే, ఆహక్కులకు చట్టం కల్పించేలా కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): సమస్యలు, సంక్షోభం నుంచి దేశాన్ని విజయం వైపు నడిపించిన మహోన్నతుడు, దళిత, అణగారిన వర్గాల మార్గదర్శకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎం ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా షాద్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమానులు వేసి నీవాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....హక్కులను పరిరక్షించిన మహానాయకుడిగా బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. బాబు జగజీవన్ రామ్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేసేలా పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రచన కమిటీ సభ్యుడిగా, దళిత అణగారిన, పీడిత వర్గాలకు మార్గదర్శకుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. భారత మాజీ ఉపప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి యెనలేని సేవలు అందించారని, రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూప కల్పన చేసి హక్కులు అందించడంలో దేశంలో విప్లవాత్మకమైన మార్పులకు, సమానత్వం, సాంఘీక దురాచారాల నిర్మూలనకు శ్రమించారని అన్నారు.50 ఏండ్లు గొప్ప పార్లమెంటేరియన్ గా, 30 ఏండ్లు కేంద్ర మంత్రిగా, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు బాధ్యతలు నిర్వర్తిస్తూ ఓటమి ఎరగని మహానేతగా ప్రపంచ రికార్డ్ పొందిన వ్యక్తి అని కొనియాడారు.బాపూజీ చరిత్ర ఎంత చెప్పినా తక్కువేనని హరిత విప్లవ సృష్టికర్త, యుద్ధరంగ వ్యూహకర్త, కార్మిక సంక్షేమ చట్టాల రూపకర్త, సామాజిక సంస్కరణ చైతన్య ఉద్యమాల ముందడుగై అందించిన సేవలు అజరామరమని అన్నారు.సమతావాదిగా, బాబాసాహెబ్ సమకాలీకుడుగా, ఈదేశ పునర్నిర్మాణంలో అతి కీలక పాత్ర పోషించిన డా,, బాబు జగజీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించకపోవడమంటే ఆమహనీయుని సేవలను, కృషిని విస్మరించడమే, అవమానించడమే అవుతుందని మండిపడ్డారు.ఈకార్యక్రమంలో జోగు నాగ భూషణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు, కల్లేపల్లి బాలు మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, ఎర్రోళ్ళ సురేశ్ మాదిగ,నాగారకుంట మహేందర్ మాదిగ, సంగెం శ్రీను మాదిగ, దర్శన్. రమేష్. రాకేష్. నాగేష్. వేణుగోపాల్. శేఖర్. యాదయ్య. నర్సింలు. శివ కుమార్. రమేష్ , పెంట నోళ్ళ రమేష్, పెంట నోళ్ళ భూషణ్, దేశాల సత్యనారాయణ, ఇటిక్యాల రాజు,కొందుర్గు జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీకెండ్ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు -సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల చర్యలు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు (సిటిపి) వీకెండ్ సందర్భంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మొత్తం 205 మంది పట్టుకున్నారు. వాహనాల వారీగా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి: రెండు చక్రాల వాహనాలు: 170. మూడు చక్రాల వాహనాలు: 08.నాలుగు చక్రాల వాహనాలు: 27 భారీ వాహనాలు: 00, రక్తంలో ఆల్కహాల్ స్థాయి (బిఏసి) ఆధారంగా నిందితుల విభజన:190 మందికి 36 మిల్లీగ్రామ్/100 మిల్లీలీటర్లు నుండి 200 మిల్లీగ్రామ్/100 మిల్లీలీటర్లు వరకు 12 మందికి 201 మిల్లీగ్రామ్/100 మిల్లీలీటర్లు నుండి 300 మిల్లీగ్రామ్/100 మిల్లీలీటర్లు వరకు 03 మందికి 301 మిల్లీగ్రామ్/100 మిల్లీలీటర్లు నుండి 550 మిల్లీగ్రామ్/100 మిల్లీలీటర్లు వరకు, అందరు నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తారు. సైబరాబాద్ పోలీసులు హెచ్చరిస్తూ, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై ప్రాణనష్టం జరిగితే, సంబంధిత వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 (హత్యకు సమానం కాని దోషపూరిత హత్య) కింద కేసులు నమోదు చేస్తారు. ఈ నేరానికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. గత వారం (2026 మార్చి 30 నుండి 2026 ఏప్రిల్ 04 వరకు): మొత్తం 47 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు న్యాయస్థానాలలో పరిష్కరించబడ్డాయి.వాటిలో:(00) మందికి జరిమానా, జైలు శిక్ష, (01) మందికి జరిమానా, సామాజిక సేవ. (46) మందికి జరిమానా మాత్రమే విధించారు.

# భూంపల్లి పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ ప్రారంభం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 05:సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటీ చైర్పర్సన్ బండ ప్రకాష్ ముదిరాజ్, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన పెద్దలందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అతిథులను ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం..డీజీపీ బి శివధర్ రెడ్డి

–పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు..సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో శనివారం అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ బి.శివధర్ రెడ్డి సైబరాబాద్ ప్రధాన కార్యాలయంలో పికిల్‌బాల్ మైదానాన్ని ప్రారంభించి, కొంతసేపు ఆటలో పాల్గొన్నారు.కార్యక్రమంలో డీజీపీ బి.శివధర్ రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్, అక్షయ విద్యా ఫౌండేషన్ చైర్మన్ జే. వివేక్ ఆనంద్, వ్యవస్థాపకుడు, ఉపాధ్యక్షుడు టి.ప్రసాద్, ట్రస్టీ ఎస్.జనార్ధన్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ..గురుకులాలలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్నవారు అవసరమైన వారికి సహాయం చేయడం గొప్ప విషయమని, అక్షయ విద్యా ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా రాత్రి తరగతులు, అధ్యయన సమయాలు నిర్వహిస్తూ పేద విద్యార్థులకు సేవలందించడం ప్రశంసనీయం అన్నారు. విద్య లేని ప్రాంతాలలో నేరాల శాతం పెరిగే ప్రమాదం ఉందని, విద్య ప్రాముఖ్యతను వివరించారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బెల్ట్ సరిగా కట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు ఈ అలవాటు కల్పించాలని కోరారు. పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ..డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ డాక్టర్ ఎం రమేష్ అక్షయ ఫౌండేషన్‌కు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. సమాజం చివరి అంచు వరకు విద్య చేరేలా సంస్థ కృషి చేస్తోందన్నారు. ట్రస్టీ ఎస్. జనార్ధన్ మాట్లాడుతూ..చిన్న స్థాయిలో ప్రారంభమైన ఫౌండేషన్ ప్రస్తుతం 140 కేంద్రాలుగా విస్తరించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదన్నారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం ప్రయోగశాలలు, ఆధునిక బోధన, ఉచిత రవాణా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఒకరు చదువుకుంటే మూడు తరాల భవిష్యత్తు మారుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పతకాలు అందజేసి సత్కరించారు. వారి తల్లిదండ్రులను సాలువాలతో గౌరవించారు. సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ సంస్థలు వాహనాలు విరాళంగా అందించాయి. నవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ నుంచి 5 హీరో జూమ్ బైకులు, ఎక్సెల్ రబ్బర్ (ప్రైవేట్) లిమిటెడ్ నుంచి 2 హీరో జూమ్ బైకులు, హార్స్కో నుంచి 2 సిట్రోయెన్ విద్యుత్ కార్లు, ఆజాద్ ఇంజినీరింగ్ నుంచి 1 సిట్రోయెన్ విద్యుత్ కారు అందించగా, మొత్తం 10 వాహనాలను డీజీపీ బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీసీపీ మురళీధర్, ఏవిఎఫ్ సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 05:సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట ఏసిపి రవీందర్ గారు జగ్జీవన్‌రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం బాబు జగ్జీవన్‌రామ్ గారు చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు.అలాగే, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ అభిలాష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భైంసా పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మూడవ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్..



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్):భైంసా పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మూడవ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు... భైంసా పట్టణంలోని సంతోషిమాత నగర్‌లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూడవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. భైంసా పట్టణంలోని సంతోషిమాత నగర్‌లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూడవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# నల్లగొండలో ఘనంగా ప్రారంభమైన "సురభి హౌసింగ్ కాలనీ"....

టిటిసిపి, ఆర్ఈఆర్ఏ అప్రూవల్‌తో రూపొందిన ఆధునిక లేఅవుట్...





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్)సాగర్ రోడ్ నల్లగొండ డాన్ బాస్కో కళాశాల పక్కనే ఆహ్లాదకరమైన విలాసవంతమైన 11 ఎకరాల్లో విస్తీర్ణమైన లేఅవుట్ చేశారు .మేనేజింగ్ డైరెక్టర్లు మొహమ్మద్ బషీరుద్దీన్, మొహమ్మద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభోత్సవం నిర్వహించారు .ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి హాజరు కాగా..అతిథులను సురభి హౌసింగ్ కాలనీ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.11 ఎకరాలలో ప్రీమియం కాలనీ విస్తరించి



ఉంది.లేఅవుట్ బుకింగ్ కౌంటర్ల వద్ద భారీగా ప్రజలు క్యూ కట్టినారు . ప్రారంభ దశలోనే ప్లాట్లకు డిమాండ్ ఊహించండి .ఆధునిక సదుపాయాలతో ప్లాట్లు రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, పార్క్‌లు ఏర్పాటు చేశారు."నల్గొండ వేగంగా అభివృద్ధి చెందుతోంది..అందుకు తగ్గట్టుగా నాణ్యమైన నివాస ప్రాజెక్ట్" అని నిర్వాహకులు తెలిపారు. పెట్టుబడిదారులకు గోల్డెన్ ఛాన్స్డ భవిష్యత్తులో విలువ పెరుగుతుందనే ఆశా భావం వ్యక్తం చేశారు.ప్రారంభ రోజే బుకింగ్‌లకు ఊహించని స్పందన పలువురు ముందస్తు రిజర్వేషన్లు అయినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆమెర్, వంగూరి లక్ష్మయ్య, మహమ్మద్ అజీమ్ ఉద్దీన్, సైఫ్ ఉద్దీన్, చిన్నాల జానయ్య, సైదులు, నల్లగొండ పుర ప్రముఖులు , కార్పొరేటర్లు తదితరులు పాల్గొని ఘనంగా ప్రారంభించారు.

# చరిత్రను శాసించిన అగ్రగన్యులలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒకరు - డాక్టర్ ఎస్ అమరేందర్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): చరిత్రను శాసించిన అగ్రగన్యూలలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒకరని ప్రముఖ సంఘ సేవకులు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఎస్ అమరేందర్ అన్నారు. స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఆరాంఘర్ చౌరస్తాలో నిర్వహించిన నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు.ముందుగా జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేంద్రంలో అనేక శాఖలు నిర్వహించిన ఆయా శాఖలకు వన్నె తెచ్చిన గొప్ప రాజకీయ తత్వవేత్త అని కొనియాడారు. మనలో ఐక్యత ఎంతో అవసరమన్నారు.

# భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి ఉత్సవాలు



చింతకాని:లోకల్ గైడ్ :నాగలవంచలో జగ్గం హోటల్ సెంటర్లో ఉన్న బాబు జగ్జీవన్ రావ్ గారి కాంస్య విగ్రహానికి మండల ఎంఆర్పిఎస్, దళిత నాయకులు ఘనంగా పూలతోనే నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచి చేపలమడుగు వీరబాబు, కొల్లి బాబు, చిర్రా ఉపేందర్ ,పగిడిపల్లి రవీంద్రబాబు, గుండ్ల వీరబాబు, గంధం జగ్జీవన్ రావు, గంధం వెంకటేశ్వర్లు, కూరాకుల గోపయ్య, పడిశాల వంశి ,పడిశాల భార్గవ్, పడి శాల కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

# ఎర్రుపాలెం మండలంలో, ఘనంగా జాగ్జీవన్ రామ్ జయంతి,వేడుకలు



ఎర్రుపాలెం :లోకల్ గైడ్ :మండలం, పరిధిలో పెద్దగోపవరం , పెగలపాడు, గ్రామాలలో, ఈ రోజు బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. ముఖ్య అధితులాగా విచ్చేసిన. ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డీ , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బండారు నరసింహా రావు జిల్లా నాయకులు. కోట రాంబాబు నవశకం ఫౌండర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేకల రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ పార్టీ బాబురావు , మైనార్టీ సెల్ అధ్యక్షులు జానీ భాషా , చొప్ప గట్లపాలెం సర్పంచ్, శ్రీనివాస రెడ్డి , రాజుల దేవరపాడు, సర్పంచ్ , మండల నాయకులు,మారాబత్తుల. సక్కుర్తి శ్యామ్,మోహన్ రావు. మొగులూరి. మోహన్, సక్కుర్తి వెంకటేష్, మారాబత్తుల ముత్యాల రావు, బాబురావు. డేవిడ్, రూబెన్, పుల్లయ్య,.గ్రామ పెద్దలు,మండల సర్పచలు. వార్డు నెంబరలు అందరూ ఈ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

# సిద్దిపేటలో డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా కలెక్టర్ హైమావతి నివాళులు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 05:సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజీఆర్ చౌరస్తా వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, దళిత సంఘాల నాయకులతో కలిసి బీజీఆర్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో విశిష్ట సేవలు అందించిన మహానేత అని కొనియాడారు. ఆయన అనేక సవాళ్లను అధిగమిస్తూ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.అలాగే డా.బీ అర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. రిజర్వేషన్ విధానం ద్వారా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిదేనని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని, పిల్లల శారీరక–మానసిక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపును వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు.ఇదిలా ఉండగా, బీజీఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డిఓ సదానందం, జిల్లా అధికారులు మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ఏప్రిల్ 5(లోకల్ గైడ్:భారత మాజీ ఉప ప్రధాని, సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందు కు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. దేశ రాజకీయ రంగంలో అర్ధ శతా బ్దానికి అగ్రశ్రేణి నేతగా శాసన సభ్యత్వంతో మొదలుకొని దేశ ఉప ప్రధాని వరకు ఎన్నో పదవులను బాబు జగ్జీవన్ రామ్ పొందారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మొదటి న్యాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీ యం అన్నారు. ఆయన జయంతిని సమతా దినంగా నిర్వహించుకుంటామని చెప్పారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వీధి దీపాల కింద కూర్చుని చదువుకున్న వారు మహానుభావులు అయ్యా రని తెలిపారు. తాను ఇక్క డికి కొత్తగా వచ్చానని, జిల్లా లోని అన్ని వసతి గృహాలను సందర్శిస్తాననీ అన్నారు. విద్యతోనే తనకు కలెక్టర్ గా గుర్తింపు, గౌరవం వచ్చాయ ని, మనం అనుకుంటే ఏదైనా సాధించ వచ్చని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు నిరంతర కృషి చేయాలని సూచించా రు. ఇష్టంతో నేర్చుకున్నది శాశ్వతంగా నిలిచిపోతుం దన్నారు. వసతి గృహాలలో ప్రతీ వారం విద్యార్థులకు సందేశాత్మక సినిమాలను చూపించాలని, మూవీ క్లబ్ ను అన్ని వసతి గృహాలలో అమలు చేయాలన్నారు. అనంతరం వసతి గృహాల విద్యార్థినిలతో బాబు జగ్జీ వన్ రామ్ జీవిత చరిత్ర గురించి ఉపన్యాసం చెప్పిం చారు. విద్యార్థిని లను అభి నందించి వారికి రాత పుస్తకా లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ వో రషీద్, కౌన్సిలర్లు మహేష్, రాజేష్, భరత్, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, సింగిల్ విండో డైరెక్టర్ సంక్లాపురం మల్లేష్, దళిత సంఘాల నాయకులు మొచ్చ శరణప్ప, సూర్యకాం త్, పరిగి రమేష్ ఈశ్వరమ్మ, మహదేవ్, ఎస్సీ వసతి గృహా ల వార్డెన్లు, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి: జిల్లా ఎస్పీ వినీత్




నారాయణపేట ఏప్రిల్ 5(లోకల్ గైడ్:భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూసామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలం దించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరు వలేనివి అని ఎస్పీ అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలనుస్మరించుకుంటూ సమానత్వం సోదరభ వం కలిగిన సమాజానిర్మానం కోసం ప్రయత్నించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ విజయ్ భాస్కర్, అడిషనల్ పీపీ సురేష్,ఆర్ ఎస్సై లు శివశంకర్, శిరీష, ఆర్మ్డు రిజర్వు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



లోకల్ గైడ్ (ఖమ్మం) భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహానేత శ్రీ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు గారు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు.దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. నేటి తరానికి బాబు జగ్జీవన్ రావు గారి ఆలోచనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నగర ప్రచార కార్యదర్శి షకీన, బీఆర్టీయూ జిల్లా నాయకులు ఎండి వై పాషా, బోజడ్ల రామ్మోహన్, ఆర్ఎంపుల వీరభద్రం, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎడెల్లి బిక్షం, కందాల వీరేందర్, మాదిరాజు శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ వివి పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు తలుపునూరి దానయ్య గౌడ్, కూరాకుల సత్యం, బాశెట్టి ఫణి కృష్ణ ,తొరేటి లింగరాజు, పోలే పొంగు వెంకట్, ఉద్యమకారుడు హుస్సేన్, నారపోగు వెంకటేష్, పడిగల చిన్ని ,నిపిట్టల తిరుమల్, మేడే బోయిన నగేష్, ఎడ్లపల్లి నవీన్, భువనగిరి కోటి, భువనగిరి ఉపేందర్, రమేష్, వట్టికోట అప్పారావు, మిరియాల రమేష్, స్వామి సాజిద్, నాగరాజు ,కోటి ,ఆనంగుల కోటేశ్వరరావు, మాలోజి సురేష్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యో

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు

### మనం అర్పించే నిజమైన నివాళి..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



లోకల్ గైడ్ ' ఖమ్మం ఖమ్మం,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు.అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ, తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారని, అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం జీవితం ద్వారా చెప్పడం కంటే, చేతల ద్వారానే సందేశం ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతి గా విశిష్ట సేవలు అందించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పని చేయాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు.అనంతరం అంబేద్కర్ భవన్ లో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, తెచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. వారు చూపిన మార్గంలో నడిచి, వారి ఆశయ సాధన కు కృషిచేయడమే, వారికిచ్చే నివాళి అని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్సి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు కామా ప్రభాకర్, మారేపల్లి వెంకట నారాయణ, అధ్యక్షులు పేర్ల మధు, సంతేటి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు జమ్మి వీరబాయి, పడిశాల వెంకన్న, లింగాల రవికుమార్, బచ్చలికూర వెంకటేశ్వర్లు, దాస్ మహరాజ్, తూరుగంటి రాజయ్య, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ మేసా ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కట్టా శేఖర్, షేక్ రంజాన్, వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సార్ భైంసా బడి చూసేనా..!

**2025 సంవత్సరంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.**




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్) భైంసా : 2025 సంవత్సరంలో ఉపాధ్యాయులదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులను అభినందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుత నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కిసాన్ గల్లి బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, అక్కడి ఉపాధ్యాయుల సేవా గుణాన్ని ప్రచురించగా, వారి సేవా భావాన్ని సభా వేదికగా సీఎం ప్రశంసించారు. అక్కడి హెడ్మాస్టర్ తన భార్య జ్ఞాపకార్థం లక్షల రూపాయల సొంత నిధులను బడి అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు వినియోగించిన తీరు ప్రశంసనీయమన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఆటో సదుపాయం కల్పించి, ఆ ఆటో చార్జీలను సైతం ఉపాధ్యాయులే తమ జీతం నుండి తలా కొంత చందా వేసుకొని భరించడం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో ఉండాలని, పేద విద్యార్థుల పట్ల చూపుతున్న దయాగుణం అభినందనీయమని తెలిపారు. వీలైతే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆ పాఠశాలను సందర్శిస్తానని సభ వేదికగా హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుతం ఈనెల 6వ తేదీన బాసర ఆలయ అభివృద్ధి పనులకు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరయ్యే సీఎం రేవంత్ రెడ్డి, బాసర నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైంసా బడిని కూడా సందర్శించడానికి ఇది మంచి అవకాశం కానుంది. గతంలో పాఠశాలకు వస్తానని ప్రకటించిన సీఎం, ఈ నేపథ్యంలో భైంసా బాలికల పాఠశాలను సందర్శిస్తారా..? అనే ఆసక్తి నెలకొంది. "భైంసా బడి ఎదురుచూస్తోంది" అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

## మానవత్వం చాటుకున్న అంగన్వాడీ టీచర్.

## సూర్యకిరణ్ పాఠశాల పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 5.( లోకల్ గైడ్).సమాజంలో ఆడంబరాలకు దూరంగా, తోటివారికి సాయం చేయడంలోనే అసలైన తృప్తి ఉందని అంగన్వాడీ టీచర్ జటావత్ సుశీల నిరూపించారు. నల్గొండలోని సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఆమె తన పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా, సేవా దృక్పథంతో జరుపుకున్నారు.సోషల్ మీడియా వేదికగా 'అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ' నిర్వహిస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చూసి సుశీల ఎంతో ప్రభావితమయ్యారు. ఆ స్ఫూర్తితో, ఈ ఏడాది తన పుట్టినరోజును ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల మధ్య గడపాలని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా సుశీల , సూర్యకిరణ్ పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, తన పుట్టినరోజు వేడుకలను ప్రారంభించారు.అనంతరం పాఠశాలలోని పిల్లలందరికీ ఆమె స్వయంగా బిర్యానీ వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. అభాగ్యులైన ఆ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. "అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న పనులు నన్ను ఆలోచింపజేశాయి. అందుకే ఈసారి నా పుట్టినరోజున ఇలాంటి పిల్లలకు నా వంతుగా ఏదైనా చేయాలని ఇక్కడికి వచ్చాను. ఈ పిల్లలతో గడిపిన సమయం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చింది" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యకిరణ్ పాఠశాల సిబ్బంది, అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సుశీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంత వ్యాపారులకు ఎండ వేడి నుంచి రక్షణగా గొడుగుల పంపిణీ

**రూ 1 కోటి విరాళాలు, 1 లక్ష 80 వేల మందికి లబ్ధిదారులకు సేవలందించిన**

**"మీకోసం మేమున్నాం" టీం**



**"మీకోసం మేమున్నాం" టీం వినూత్న సేవ : ఛైర్మన్ నీలి ప్రకాష్**

చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం ఆదివారం సంతలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులు ఎండ తాపానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, "మీకోసం మేమున్నాం" టీం వినూత్న సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యంగా వృద్ధ మహిళా వ్యాపారులకు నిలువ నీడ కూడా లభించని పరిస్థితిని గుర్తించిన ఈ సంస్థ, వారికి సహాయంగా ఉచితంగా నీడ గొడుగులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో గొడుగు ధర రూ 700 చొప్పున దాతల నుండి విరాళాలు సేకరించి, రెండవ విడతగా తెప్పించిన 12 గొడుగులను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా టీం ఛైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ, గత 8 సంవత్సరాలుగా సంస్థ చర్ల మండల ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నదని తెలిపారు. సుమారు రూ 1 కోటి విరాళాలను సేకరించి, 1 లక్ష 80 వేల మందికి పైగా లబ్ధిదారులకు సేవలు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం సంతలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు సహాయంగా ఈ గొడుగులను పంపిణీ చేస్తున్నారని, మిగిలిన వ్యాపారులకు కూడా త్వరలో మరిన్ని గొడుగులు అందజేస్తామని తెలిపారు. ప్రతి సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, చింతా రామ్మోహన్ మాష్టారు, బీవీ ప్రసాద్, అభిషిక్తుని ప్రేమ్ కుమార్, చింతలపాటి అశోక్, కొమ్మినేని నాగేశ్వరరావు, దొడ్డి తాతారావు, కుప్పాల సౌజన్య, రేగల్ల సుధాకర్, బేతా సతీష్, కుంట సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ సీపీ ఆఫీస్‌లో సమీక్ష

## సమావేశం నిర్వహించిన రాష్ట్ర..డీజీపీ బి శివధర్ రెడ్డి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ సీపీ ఆఫీస్ ఆడిటోరియంలో తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. సైబర్ క్రైమ్, ట్రాఫిక్, నేరాల పరిస్థితులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. డీజీపీ బి.శివధర్ రెడ్డి ట్రాఫిక్ భద్రతపై కీలక సూచనలు చేస్తూ, ద్విచక్ర వాహనదారులు, పాదచారుల మరణాలు పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. "అరివ్ అలివ్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13-18 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, " డిఫెన్సివ్ డ్రైవింగ్" పాటించాలని సూచించారు. 42-45 ఏళ్ల వయస్సు గల వ్యక్తులు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. రోడ్డు భద్రతను బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలపై డీజీపీ హెచ్చరిస్తూ, పార్ట్ టైమ్ జాబ్స్, ట్రేడింగ్, ఫిషింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, మోసపోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..కమిషనరేట్ పరిధిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఐటీ కారిడార్ విస్తరించి ఉన్నాయని తెలిపారు. పోలీసుల కృషి, ప్రజల సహకారంతో సైబరాబాద్ అభివృద్ధి సాధ్యమైందన్నారు. మురికివాడల విద్యార్థులు నేరాలకు దూరంగా ఉండేందుకు ఎన్జీవోలతో కలిసి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి నేరాల గణాంకాలను వివరించగా,సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్ సైబర్ మోసాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ "అర్రివ్ అలివ్ కాంపెయిన్-2026" ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ మానిటరింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్ కోటి రెడ్డి, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్.శ్రీనివాస్, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ ఎస్.శేషాద్రిని రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



( లోకల్ గైడ్ ఖమ్మం)స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం యూకేజీ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రీ ప్రైమరీ పిల్లలకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తు క్లాసులకు ఆహ్వానం పలుకుతూ, ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని,వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేలకొండపల్లి డిగ్రీ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఫిజిక్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొని ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేట్లకు సర్టిఫికెట్స్ ప్రధానం చేస్తూ వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లల యొక్క భౌతిక మరియు



మానసిక ఆరోగ్యాల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వారికి ప్రత్యేక సమయం కేటాయించాలని ప్రతిరోజు వారికి ఆటపాటలకి అవకాశం ఇవ్వాలని చదువు పట్ల ఒత్తిడి రాకుండా, ఆడుతూ పాడుతూ నేర్చుకునేలాగా, చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. పిల్లల ప్రగతి పట్ల వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## దేశంలో విప్లవాత్మకమైన మార్పులకు పునాదులు వేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): దేశంలో విప్లవాత్మకమైన మార్పులకు పునాదులు వేసిన గొప్ప మహనీయుడు, సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, మాజీ శాసనమండలి చైర్మన్ కే స్వామి గౌడ్ లు అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతిని పురస్కరించుకొని ఆరాంఘర్ చౌరస్తా, బుద్వేల్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య పాల్గొని ప్రసంగించారు. ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశాన్ని విజయం వైపు నడిపించిన మహోన్నతుడు, దళిత, అణగారిన వర్గాల మార్గదర్శకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన అయన హయాంలో అనేక చట్టాలకు రూపకల్పన చేసిన గొప్ప నాయకుడు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. 50 ఏండ్లు గొప్ప పార్లమెంటేరియన్ గా, 30 ఏండ్లు కేంద్ర మంత్రిగా, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు బాధ్యతలు నిర్వర్తిస్తూ ఓటమి ఎరగని మహానేతగా ప్రపంచ రికార్డ్ పొందిన గొప్ప నాయకుడని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్, ప్రధాన కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్, కోశాధికారి పలుగు చెరువు మహేందర్, ఇతర కమిటీ సభ్యులు, సలహాదారులు వనం నరసింహ మాదిగ, కోరని బాలరాజ్, పలుకు చెరువు మహేష్, పోతురాజు యాదయ్య, ఏ సదాలక్ష్మి, ఎడ్ల కాడి సూర్యం, పంబాల రాజు, పి మోహన్ రావు, కె హరినాథ్, గుడిసె యాదయ్య, తలారి అశోక్, లలిత్ వర్రీ, వీర్లపల్లి నవీన్, పచ్చ నర్సింగ్ రావు, గోల్కొండ యాదయ్య, గోల్కొండ రాజు వై. శ్రీధర్, నందిగామ నర్సింహా, కోరని ప్రసాద్, ప్రేమ్ గౌడ్, కోరని ప్రసాద్, బండారి శంకర్ సరికొండ వెంకటేష్, ప్రొఫెసర్ కే. రవీందర్ జంగయ్య వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కళాకారులు ఆటపాటలతో ఉత్తేజపరిచారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా**

**ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 ( లోకల్ గైడ్): భారత దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడు మాజీ ఉప ప్రధాన మంత్రి, భారతదేశ మొట్ట మొదటి కార్మిక శాఖ మాత్యులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆయన చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ...**

బాబు జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.అలాగే ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పోలీసు అధికారులకు సూచించారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

### 12నెలల వేతనం చెలించాలి.

### సిఐటియూ జిల్లా కార్యదర్శిఎం . డి. సలీం .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్).సాంఘిక సంక్షేమ ,మైనారిటీ, వెనుకబడిన తరగతుల గురుకులాల సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి 12 నెలల వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు.ఆదివారం సిఐటియు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీల పరిధిలో దాదాపు 12 వేల మంది ఉద్యోగులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరందరి సేవలను ఈనెల 23తో నిలిపివేస్తున్నప్పటికీ, తదుపరి సర్వీసుకు సంబంధించి స్పష్టత ఇవ్వకపోవడంతో వారిలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అన్నారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేవలం 10 నెలల వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో వేసవి సెలవుల్లో వారు జీవనంకోసం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి 12 నెలల వేతనం ఇవ్వాలని కోరినప్పటికీ.. ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఉద్యోగులు చెపుతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు అంతంతమాత్రమే ఇస్తున్నారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేదు. విద్యా సంస్థల్లో పనిచేసే వారి పరిస్థితి మరింత దారుణం. వారికి కేవలం 10 నెలల జీతాలు మాత్రమే ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఏడాదిలో 10 నెలలు ఇక్కడ పనిచేసి మిగిలిన రెండు నెలలు ఎక్కడ పనిచేయాలి. ఈ రకమైన వివక్షను ప్రభుత్వం వీడాలి.మానవీయకోణంలో ఆలోచన చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరులు సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ భారత ఉప ప్రధాని

## కీ:శే బాబూ జగ్జీవన్ రాం 119 జయంతి వేడుకలు.



ఖమ్మం :లోకల్ గైడ్ :భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు గారి జయంతి వేడుకలు ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురుప్రసాద్ , జిల్లా నాయకులు శ్రీ బొజ్జా గంగయ్య ,,మడుపల్లి బాబు ,,తేళ్ళూరి యాదగిరి ,టేకుమట్ల వెంకయ్య జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి శ్రీ పగిడిపల్లి వెంకటేశ్వర్లు , సీనియర్ నాయకులు పల్లె ఆదాం , కారుమంచి దయాకర్ రావు , చెరుకుపల్లి ఐజాక్ , అద్దంకి గోపాలకృష్ణ , తదిలు పాల్గొన్నారు.



# కావడిగుండ్ల వాసుల బస్సు కష్టాలకు చెక్! సెలవుల్లోనూ పరుగెత్తనున్న ఆర్టీసీ బస్సు!

లోకల్ గైడ్ వార్తతో స్పందించిన ఎమ్మెల్యే, సమస్య పరిష్కారం!

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఆదివారం, సెలవు రోజుల్లో రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న కావడిగుండ్ల ప్రాంత ప్రజల కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించే అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవతో కావడిగుండ్ల బస్సు సర్వీసు ఇకపై అన్ని రోజులూ నిరంతరాయంగా నడవనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో కావడిగుండ్లకు బస్సు సర్వీసు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే, గత కొంతకాలంగా ఆదివారాలు మరియు ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో ఈ బస్సు నడవకపోవడంతో విద్యార్థులు, నిత్యం ప్రయాణించే కూలీలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని లోకల్ గైడ్ తెలంగాణ పత్రిక ప్రచురించిన కథనం ద్వారా ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళింది. పత్రికా వార్తపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ఆదివారాలు మరియు సెలవు దినాల్లో కూడా బస్సు సర్వీసును కొనసాగించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్పందించారు. ఇకపై కావడిగుండ్ల బస్సు సర్వీసు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతిరోజూ నడుస్తుందని స్పష్టం చేశారు. బస్సు సర్వీసు పునరుద్ధరణ పట్ల కావడిగుండ్ల గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించినందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సర్కిల్ ఇన్స్పెక్టర్ లకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాయకుడు అంటే కేవలం హామీలు ఇవ్వడం కాదు, సమస్య వస్తే వెన్నంటి ఉండి పరిష్కరించేవాడు అని ఎమ్మెల్యే మరోసారి నిరూపించారు అని గ్రామ పెద్దలు కొనియాడారు.

# మిడ్జిల్‌లో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ



మిడ్జిల్ ఏప్రిల్ 5(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం సాధనలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, మిడ్జిల్ గ్రామ సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ మమత, సంఘం అధ్యక్షులు దేవయ్య, గౌరవ అధ్యక్షులు బాలయ్య, సీనియర్ నాయకులు దానియేలు, బుచ్చయ్య, వెంకటయ్య, వెలుగు వెంకటయ్య, రవీంద్ర, ప్రతాప్, శ్రీనివాసులు, సురేష్, ప్రభుదాస్, వార్డు సభ్యులు వెంకటయ్య, కుర్మయ్య, లక్ష్మారెడ్డి, జహిర్ ఉస్మాన్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ద్వారా యువతకు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం..

దశల వారీగా డివిజన్ లలో అభివృద్ధి పనులకు శ్రీకారం..

58 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్05(లోకల్ గైడ్ న్యూస్):ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. ఆదివారం రోజున ఎన్జీఓస్ కాలనీ,వడ్డేపల్లి లో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు



దశల వారీగా చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం రోజున 58 వ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్నికల ముందు పాదయాత్రగా నియోజకవర్గంలో తిరిగిన క్రమంలో ఆనాడు నా దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతున్నదని అన్నారు.26 డివిజన్లలో డివిజన్ల వారీగా పర్యటన చేపట్టి నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని చెప్పారు.అన్ని శాఖల అధికారులు నేరుగా ప్రజల మధ్యనే ఉంటూ పరిష్కరిస్తామని తెలిపారు.అభివృద్ధి పనులు అవసరం ఉన్నచోట నిధులను మంజూరు చేసి తప్పకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ డివిజన్ల పర్యటనలో ప్రత్యేకంగా అభివృద్ధికి దోహదపడుతాయని అన్నారు.జరుగుతున్న అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజల సహకారం ఉన్నప్పటికీ రానున్న రోజులలో ప్రజలు అభివృద్ధికి సహకారాలు అందించారని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో ఫ్రిడ్జ్ పేలి మహిళ మృతి.





నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (లోకల్ గైడ్):ఫోటోలో పేర్కొన్న మహిళ నిన్న రాత్రి అనగా 04.04.2026 అందాజ రాత్రి 10 గంటల సమయంలో మాహలక్ష్మి వాడ, డబుల్ బెడ్ రూమ్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రిడ్జ్ పేలి మంటలు చెలరేగడం వల్ల ఒళ్లంతా కాలిన గాయాలై చనిపోయినది , ఇట్టి మహిళను గుర్తుపట్టుటకు ఎడమ చేతి పైన సాయిలు, లలిత& బాలాజీ అని తెలుగులో పచ్చబొట్టు కూడా రాసి ఉంది. రంగు చామన ఛాయా ఎత్తు.5.1 కలదు ఇట్టి మహిళల శవాన్ని నిర్మల్ ప్రభుత్వాసుపత్రిలోని మార్చురి యందు ఉంచడం జరిగిందిఇట్టి మహిళలను గుర్తుపడితే సమాచారాన్ని నిర్మల్ టౌన్ పోలీసులకు తెలుపగలరు తెలుపగలరుసంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు.8712659511 ..8712659512

# రైతు సమస్యలు పరిష్కరించాలి. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 5. ( లోకల్ గైడ్)ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి త్వరితగతిన కొనుగోలు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం తెలంగాణ రైతు సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు భరోసా మూడు విడతలు పెండింగ్ లో ఉన్నదని ఎకరా రెండు ఎకరాలు ఉన్నవారికి ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. మూడు విడుదల రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, రైతు రుణమాఫీ అందరికీ జరిగే విధంగా చూడాలని కోరారు అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తార్పల్స్ అందుబాటులో ఉంచాలని ధాన్యానికి సరిపడా బస్తాలు అందుబాటులో ఉంచాలని, రైతాంగానికి మంచినీరు ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు యుద్దాల వలన పేదలు అనేక విధాలుగా నష్టపోతున్నారని యుద్ధం వద్దు ,శాంతి ముద్దు అనే నినాదంతో భారత ప్రభుత్వం మోడీ అమెరికాతో సంప్రదింపులు జరిపి యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, బండా శ్రీశైలం, చాపల మారయ్య , కత్తి శ్రీనివాస్ రెడ్డి మంగారెడ్డి సాగర్ల మల్లేష్ దేవిరెడ్డి అశోక్ రెడ్డి ఊర్మిళ, మల్లయ్య, ఐతరాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## "మన ఇసుక వాహనం"తో సులభ ఇసుక బుకింగ్ దళారులకు చెక్, ప్రజలకు పారదర్శక సేవలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 05:సిద్దిపేట జిల్లాలో ఇసుక సరఫరా ప్రక్రియను పారదర్శకంగా, అవినీతి రహితంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన ఇసుక వాహనం" పథకం ద్వారా ప్రజలకు సులభంగా ఇసుక అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు.ఈ పథకం ద్వారా ఇకపై దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా, ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చు. ఇందుకోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, దరఖాస్తు సమర్పించిన అనంతరం నిర్ణీత రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు తహసీల్దార్ పరిశీలించి, అర్హత ఉన్నవారికి ఇసుక మంజూరు చేయబడుతుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం మాత్రమే చెల్లింపులు చేయాలని సూచించారు.మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా అధికారిక వెబ్‌సైట్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు

## సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 . (లోకల్ గైడ్):సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని న్యూ కలెక్టరేట్ రోడ్డులో ఆయన విగ్రహానికి ఆదివారం మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని అన్నారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి న్యాయవాది గాజుల రవికుమార్, కౌన్సిలర్ కత్తి నరేందర్, మాజీ ఎంపీపీ సాదా సుదర్శన్, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగన్న, లక్ష్మణ్, కోశాధికారి ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యాదవ ప్రజ ప్రతినిధుల సన్మాన సత్కార మహోత్సవం

-ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 05 : ఖమం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అద్వర్యం లో ఆదివారం నాడు బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా యాదవ ప్రజ ప్రతినిధుల సన్మాన సత్కార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లల నవీన్ యాదవ్. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను సింగరేణి మండల అఖిల భారత యాదవ మహసభ నాయకులు గజమాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహసభ ఖమ్మం గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్ , అఖిల భారత యాదవ మహసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ , అఖిల భారత యాదవ మహసభ ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, అడ్డగోడ ఐలయ్య యాదవ్, బి.రమేష్ యాదవ్, మారబోయిన రామచంద్రయ్య (రాము) యాదవ్, యెనిక రవీందర్ (రవి )యాదవ్,ఉప సర్పంచులు దేగలధనలక్ష్మి , నన్నే బోయిన ఉపేందర్ యాదవ్, పల్లపాటి రామకృష్ణ యాదవ్, ఆవుల సత్యనారాయణ యాదవ్ , కడారి వెంకట్ యాదవ్, మేకల కుమారస్వామి యాదవ్ , సీటు మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం, కృషి చేసిన స్వాతంత్ర సమర యోధులు డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): సమాజంలో అణగారిన అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆరాంఘర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగజీవన్ రాం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో అయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చౌరస్తాలోని విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ....బాపూజీ చరిత్ర ఎంత చెప్పిన తక్కువేనన్నారు. కేంద్ర మంత్రి గా అనేక పదవులు అనుభవించిన ఆ పదవులకే వన్నె తెచ్చిన గొప్ప మహనీయుడన్నారు. అయన ఆశయ సాధన కోసం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి రమేష్, నందిగామ నరసింహ, పోయిల జీవన్ దాస్, వనం నరసింహ మాదిగ, పలుగు చెరువు మహేష్, ఆర్ శ్రావణ్ కుమార్, లలిత్ వర్రీ, ఏ సదాలక్ష్మి, పోతురాజు యాదయ్య, నత్తి ధనుంజయ్, గగన్ పహాడ్ యాదయ్య, జాన్ పాల్, గుడిసె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


## సుఖ్ దేవ్ నగర్ లో మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని

ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05( లోకల్ గైడ్ ప్రతినిధి)బంజారాహిల్స్ రోడ్ నెం.4లోని సుఖ్ దేవ్ నగర్ బస్తీలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్తీ పంచ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బస్తి కమిటీ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో వ్యవసాయాన్నిఆధునీకరించటంతో పాటు ఆహార సంక్షోభ సమయంలో దేశాన్ని గట్టెక్కించారని కీర్తించారుపారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అంతేకాకుండాస్వాతంత్ర సమరయోధుడిగా, రాజకీయవేత్తగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా బస్తీప్రతినిధులుస్మరించుకున్నారు. కార్య క్రమంలో బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరుంధతి మేధావుల సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5. (లోకల్ గైడ్). నల్లగొండ పట్టణంలోని ఎన్ . జి.కాలేజీ ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ ఉప ప్రధాని డా,,బాబు జగజీవన్ రామ్ 119వ,జయంతి కార్యక్రమం సందర్భంగా. అరుంధతీయ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ,వారియొక్క విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిడా,,బాబు జగజీవన్ రామ్ కార్మికుల కొరకు కర్షకుల కొరకు ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప మేధావి అని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు వారి ఆశయాలను మా సంఘం ఆధ్వర్యంలో ముందుకు తీసుకెల్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి నిరంతరం పాటుపడుతామని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు బాకీ యాదగిరి సభ్యులు శ్రీపతి యాదయ్య ,బర్రె సుదర్శన్ కొంపెల్లి మత్స్యగిరి ,గురుమూర్తి , పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తితో గా ముందుకేళ్ళాలి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): స్వతంత్ర సమర యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తితో తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని నాంపల్లిలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు కార్మిక, వ్యవసాయ, రక్షణ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా...ఈస్టర్ డే వేడుక




మల్కాజిగిరి, ఏప్రిల్ 5 లోకల్ గైడ్: మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథ్ పురంలోని బెతల్ గోస్పెల్ చర్చ్ లో ఆదివారం ఈస్టర్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి క్రైస్తవ మత పెద్దలు, అధిక



సంఖ్యలో క్రైస్తవులు హజరైనారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంత రం వారు మాట్లాడుతూ...'ఈస్టర్ డే' అనేది మనకు ఒక గొప్ప పాఠం.. ఏ కష్టమూ శాశ్వతం కాదు, ఏ అన్యాయమూ గెలవదు. క్రీస్తు పునరుత్థానం మీ జీవితాల్లో కొత్త ఆశలను, ఆనందాలను నింపుతుందని ఈస్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమౌలాలి 186 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, చంద్రకాంత్, మల్కాజ్గిరి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహానేత బాబు జగ్జీవన్ రావు జయంతి



ఖమ్మం: (లోకల్ గైడ్ :ఏప్రిల్ 5, ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు గారు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు.దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. నేటి తరానికి బాబు జగ్జీవన్ రావు ఆలోచనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నగర ప్రచార కార్యదర్శి షకీన, బీఆర్టీయూ జిల్లా నాయకులు ఎండి వై పాషా, బోజడ్ల రామ్మోహన్, ఆర్ఎంపుల వీరభద్రం, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎడెల్లి బిక్షం, కందాల వీరేందర్, మాదిరాజు శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ వివి పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు తలుపునూరి దానయ్య గౌడ్, కూరాకుల సత్యం, బాశెట్టి ఫణి కృష్ణ ,తోరేటి లింగరాజు, పోలే పొంగు వెంకట్, ఉద్యమకారుడు హుస్సేన్, నారపోగు వెంకటేష్, పడిగల చిన్ని ,నిపిట్టల తిరుమల్, మేడే బోయిన నగేష్, ఎడ్లపల్లి నవీన్, భువనగిరి కోటి, భువనగిరి ఉపేందర్, రమేష్, వట్టికోట అప్పారావు, మిరియాల రమేష్, స్వామి సాజిద్, నాగరాజు ,కోటి ,ఆనంగుల కోటేశ్వరరావు, మాలోజి సురేష్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవకోటి కళ్యాణ్ పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం:( లోకల్ గైడ్ ) ఏప్రిల్ 5,ఖమ్మం జిల్లా ఏదులాపురం 31 వ వార్డు కి చెందిన నవకోటి కళ్యాణ్ అనారోగ్య కారణం గా నిన్న సాయంత్రం ఏదులాపురం లో వారి స్వగృహం నందు తుదిశ్వాస విడిచిన విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కళ్యాణ్ పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివ్వాళు ు అర్పించి, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపి, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చి,నిరుపేద కుటుంబం కావటం తో దహన సంస్కారాల నిమ్మిత్తం సురేష్ నాయక్ వారి సొంత నిధుల నుండి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు జయప్రసాద్ రావు, మేళ్లచెరువు సురేష్, వడ్లకుంట భుజంగా రావు, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు కలిసి బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ పలువురు నేతలు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధి దిశగా ఆయన చూపిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం కోసం ఆయన చూపిన దృక్పథం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయన ఆలోచనలు, విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామీణాభివృద్ధి, కార్మిక సంక్షేమం, వ్యవసాయ రంగానికి ఆయన అందించిన సేవలు దేశ నిర్మాణంలో కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావం ప్రతి ప్రజాప్రతినిధి అనుసరించాల్సిన మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు. చిన్నతనం నుండే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన, విద్యనే ఆయుధంగా మలచుకుని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగ్జీవన్‌రామ్ కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు ఎస్పీ వివరించారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎస్పీ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని ఎస్పీ పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ, మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఎంటిఓ సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు ప్రవీణ్, రవి, రామకృష్ణ, మనీషా లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

.....జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ : ఏప్రిల్ 6 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## సిద్దిపేటలో ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా కమిటీ ఏర్పాటు పై కీలక చర్చలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 5:సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సభ్యులు పరస్పరం చర్చించారు.సభలో సభ్యులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ, ఎన్ హెచ్ ఆర్ సి ప్రధాన ఉద్దేశాలు, బాధ్యతలపై విశదంగా చర్చించారు. మానవ హక్కులను పరిరక్షించడం, సమాజంలో ప్రతి వ్యక్తి పాత్ర ఎంత ముఖ్యమో, అలాగే జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి గౌడ్, అడ్వకేట్ సంపత్ ఎర్రవెల్లి, మాజీ సర్పంచ్ నెమలి సుభాష్, సామాజిక కార్యకర్త బాగయ్యగారి కార్తీక్ రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షురాలు శ్రీమల సునీత, మహిళా మండలి అధ్యక్షురాలు బైతి వెంకటలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రభు రాజ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజేష్, సామాజిక కార్యకర్త నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి సిద్దిపేట జిల్లా కమిటీని త్వరలో ఏర్పాటు చేయాలని సభ్యులు నిర్ణయించారు. సమాజంలో న్యాయం, సమానత్వం స్థాపన కోసం ఎన్ హెచ్ ఆర్ సి కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.

## మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి

....జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ :డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డా.బాబూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం విశిష్ట



సేవలు అందించి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఉన్నత స్థాయికి ఎదగాలంటే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలకు మంత్రిగా సేవలందించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతంగా పనిచేసి ప్రజాసేవకు అంకితభావంతో నిలిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వివక్ష లేకుండా సమానత్వంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, అదనపు కలెక్టర్ వేణు గోపాల్, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు సాబీర్ పాషా, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. శ్రీలత, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి శ్రీనివాస్, కో-కన్వీనర్లు చదలవాడ సూరి, కూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు, మద్దెల సూరి తదితరులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్వాల్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ భోజన నాణ్యత మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశం




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 05:మిరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో




పరిశీలించారు.ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కూరల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రతి వంటకం రుచికరంగా ఉండేలా వండి, విద్యార్థులు కడుపునిండా భోజనం చేయేలా చూడాలని వార్డెన్‌కు ఆదేశించారు.ఇంతకుముందు వంటగది పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని గుర్తు చేస్తూ, ప్రస్తుతం పరిస్థితి కొంత మెరుగైనప్పటికీ, విద్యార్థులు భోజనం చేసిన వెంటనే పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోజువారీ విద్యార్థుల హాజరు ప్రకారం సరిపడా వంట సరుకులు అందించాలన్నారు. భోజనం, వసతి, విద్య విషయాల్లో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రిన్సిపాల్‌ను కలెక్టర్ ఆదేశించారు.

## ఇంచార్జులుగా జిల్లా డిసిసి సభ్యుల నియామకం..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని డీసీసీ కమిటీ సభ్యులందరినీ జిల్లా పరిధిలోని మండలాలు,సిటీ కార్పొరేషన్ మున్సిపాలిటీలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించినట్లు డిసిసి జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి తెలిపారు.నియమించబడిన సభ్యులు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ప్రజలతో మరింత దగ్గరగా మమేకమై,పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బి ఎస్ ముక్తా సోమాజిగూడ లో బి ఎస్ ముక్తా.వెల్ఫేర్ అండ్. డెవలప్మెంట్ కమిటీ మెంబెర్స్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళిని అర్పించారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బి ఎస్ ముక్తా సోమాజిగూడ లో బి ఎస్ ముక్తా.వెల్ఫేర్ అండ్. డెవలప్మెంట్ కమిటీ మెంబెర్స్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళిని అర్పించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ జయంతి రోజున జరుపుకునే "సమతా దివస్" సందర్భంగా, సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం కోసం



దళిత నేత బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆయన, నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు ఎదిగిన మహనీయుడు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సోమాజిగూడ నుంచి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. బట్టు శ్రీనివాస్ కే బాలకృష్ణ , టి శ్రీనివాస్, ఈశ్వరయ్య గౌడ్ , సి రజినీకాంత్, జి జ్ఞానేశ్వర్, ఎం యాదయ్య, సి సత్యనారాయణ, ఎస్ లక్ష్మణ్, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయ పునర్నిర్మాణకి 225 కోట్లు కేటాయించడం హర్షనియం

**ఒకేసారి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతే**

**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



నిర్మల్ : లోకల్ గైడ్ : బాసర ఆలయ పునర్నిర్మాణం మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం 225 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు జీవో విడుదల చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం తన నివాసంలో ప్రభుత్వం జీవో విడుదలచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరినప్పటికీ అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర విషయంలో రెండుసార్లు అధికారులతో సమీక్ష నిర్వహించడం, ఒకేసారి 225 కోట్లు నిధుల విడుదల చేయడం పట్ల ఆయనకు నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు చెప్పారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన అమ్మవారి పుణ్యక్షేత్రం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి దృష్టి సారించడాన్ని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారన్నారు. 225 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం, రాజ గోపురాల నిర్మాణం, కోనేరు ఆధునికరణ, రోడ్ల విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ కు 327 కోట్ల నిధులు ఖర్చవుతాయని తనికెళ్ల ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ కంపెనీ అంచనాలు తయారు చేసిందన్నారు. అమ్మవారి క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు శంకుస్థాపనకు రావడం, తన మనవడికి అక్షరాభ్యాసం ఇక్కడే చేయించడం ఆనందంగా ఉందన్నారు. గత పాలకులకు కనువిప్పు కలిగేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమానికి పెద్ద మొత్తంలో భక్తులు తరలి రావాల్సిందిగా కోరారు. అనంతరం బైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సీనియర్ నాయకులు సాంప్లీ రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము మాట్లాడుతూ బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. పదేపదే శాసనసభలో ప్రస్తావించడం, ముఖ్యమంత్రిని కలవడంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో గత పది సంవత్సరాల కాలంలో బాసర ఆలయ అభివృద్ధిని పట్టించుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యమన్నారు.

## మహనీయుల ఉత్సవా సమితి రిజిస్ట్రేషన్ 3/5అంబేద్కర్ సర్కిల్ లేబర్ అడ్డా దగ్గర సమితి ఆధ్వర్యంలో బాబు జాగ్జీవన్ రామ్ 119 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05( లోకల్ గైడ్ ప్రతినిధి)మహనీయుల ఉత్సవా సమితి రిజిస్ట్రేషన్ నెంబర్ 3/5అంబేద్కర్ సర్కిల్ లేబర్ అడ్డా దగ్గర సమితి ఆధ్వర్యంలో బాబు జాగ్జీవన్ రామ్ 129వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొలంపల్లి అశోక్ ఉమిడి రాష్ట్ర మాజీ ఎస్టీ ఎస్ సి కమిషన్ చైర్మన్ అజ్మీరా రాజు నాయక్ బి సి సెల్ కార్యదర్శి బాలాజీ గోస్వామి సమితి చైర్మన్ దోరపల్లి సురేష్ అధ్యక్షులు దోరపల్లి రమేష్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఇంద్రవెల్లి రవి కొద్దుటీ యాదగిరి శేఖర్ సాయి జీవన్ ఇంకా అనేక మంది బహుజన బిడ్డలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఘనంగా చర్లలో కనకదుర్గమ్మ ప్రధమ వార్షికోత్సవం భారీగా హాజరు కావాలని ఆలయ కమిటీ పిలుపు



చర్ల : లోకల్ గైడ్ :చర్లలోని చిన్న ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రధమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వేపతోరణాలు, మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి భావాన్ని కలిగించేలా సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రద్దీతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇలాగే మరింత వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. భక్తుల సహకారం, ఆశీర్వాదాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ప్రత్యేక పూజలు, ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ వారు పిలుపునిచ్చారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా వచ్చి పాల్గొనాలని కోరారు.

## తీసుకున్న అప్పు చెల్లించాలని బాధితురాలి ధర్నా

-భార్యాభర్తపై పోలీసులకు ఫిర్యాదు..




పెద్దపల్లి, ఏప్రిల్.05(లోకల్ గైడ్)అవసరాల నిమిత్తం తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమన్నందుకు తనపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలు ఒద్దం స్వరూప అప్పు తీసుకున్న వారి ఇంటిముందు ఆదివారం ధర్నా చేపట్టింది. వివరాళిలా ఉన్నాయి. పెద్దపల్లి శాంతినగరుకు చెందిన భార్యాభర్త తోడేటి సంధ్య బాపు తనవద్ద నుండి రెండేళ్ళక్రితం రూ.43లక్షలు తీసుకొని రూ.20లక్షలు చెల్లించారని, మిగతా డబ్బులు అడిగితే ధూషిస్తున్నారని ఆరోపించింది. రియల్ ఎస్టేట్, బంగారం స్కీం పేరుతో తనను మోసగించారని పేర్కొంటు పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించాలని పోలీసులను స్వరూప వేడుకున్నది

## సిద్దిపేటలో 'కనువిప్పు' కార్యక్రమం నేరాలు, సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 05: సిద్దిపేట పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో 'కనువిప్పు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రెండవ ఠాణా ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలు, మూఢనమ్మకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. మహిళల భద్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శాంతియుత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వామ్యం కావాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 'సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర' పేరుతో నిర్వహిస్తున్న భారీ జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు, 1400కి పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్పెక్టర్ ఉపేందర్ సూచించారు.

## మానవత్వం చాటుకున్న స్నేహితులు మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్దపల్లి, ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్)వారంతా చిన్ననాటి స్నేహితులు కలిసిమెలిసి మాట్లాడుకుంటూ చదువుతున్నారు..అందరూ ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అకాల మృతి చెందాడు అన్న విషయం తెలిసి చలించి పోయారు ఎలాగైనా స్నేహితునికి కుటుంబానికి అండగా నిలవాలని చేయి చేయి కలిపి చేతన ఇంత సహాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు.. పూర్వ విద్యార్థులు నగదును మొత్తాన్ని సేకరించి మిత్రుడి కుటుంబానికి అందజేశారు వివరాల్లోకెళ్తే జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి ఎలుకపల్లి తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో2004-2007 బ్యాచ్ చెందిన బాలమిత్రులంతా కలిసి మిత్రుని కుటుంబానికి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని ఆ కుటుంబానికి సహాయం చేయాలని సంకల్పంతో 37,600 రూపాయలను సేకరించారు.ఆ నగదును ఆదివారం రోజు స్నేహితుని కుటుంబానికి అందజేశారు ఇందులో స్నేహితుల పిడుగు సతీష్, సంపత్, శీను, పూజ మానస, అర్చన, పుష్పలత, సుప్రియ, విజయ్, బొబ్బిలి శ్రీనివాస్, సదయ్య, సతీష్, కుమార్ , సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్05(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యహనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో విశిష్ట పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దళిత వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల వల్లనే తాను దళిత బిడ్డగా పార్లమెంట్ స్థాయికి ఎదగగలిగానని పేర్కొన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యా రంగంలో ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, దళిత మేధావులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఎస్సీ వర్గాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వచ్చే ఏడాదిలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు

- బాబు జగజ్జీవన్ రామ్ వంటి గొప్ప వ్యక్తి సూచించిన మార్గంలో మన మందరం నడవాలి

- స్వాతంత్ర పోరాటాలలో ప్రజల హక్కుల కోసం కృషిచేసిన మహా గొప్పవ్యక్తి

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :ఆదివారం వికారాబాద్ పట్టణంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని స్పీకర్ మాట్లాడుతూ...సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా,ఉప ప్రధానిగా సుదీర్ఘ కాలం దేశానికి సేవలు చేశారని ఆయన తెలిపారు.స్వాతంత్రోద్యమం సందర్భంగా క్విట్ ఇండియా, సత్యాగ్రహం తదితర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని జైలుకు వెళ్లారని, 1935లో అంటరానితనం పారదోలేందుకు, ప్రజలందరికి సమానత్వం కోసం “ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్“అనే సంస్థ ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ పాత్ర పోషించారని ఆయన అన్నారు.రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలిసి సామాజిక న్యాయం కోసం తన వంతు కృషి చేశారని తద్వారా రాజ్యాంగ ఫలాలు దేశంలోని అట్టడుగు వర్గాలకు అందడంలో ఆయన భూమిక పోషించారని తెలిపారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా సేనలను నడిపించి బంగ్లాదేశ్ ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారని స్పీకర్ తెలిపారు. 1974 లో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో “హరిత విప్లవం“ తీసుకురావడంలో బాబు జగజ్జీవన్ రామ్ క్రియాశీలక పాత్ర అని చెప్పారు . సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని ఆయన చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం అవకాశాల సమాన పంపిణీకి దారితీసిందని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో ముఖ్యంగా వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం సభాపతి కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని వారి జయంతిని సమానత్వ దినోత్సవంగా ప్రతి ఏటా ఏప్రిల్ 5 వ తేదీన దేశ వ్యాప్తంగా జరుపుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.బాబు జగజ్జీవన్ రామ్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలు, కులాల వారికి సమానంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణి ఇవన్ని కూడా అన్ని వర్గాలకు సమంగా



అందుతున్నాయి. అదేవిధంగా బిసి లకు 42 శాతం వరకు రిజర్వేషన్ల పెంపు నిర్ణయం, దేశంలోనే మొదటగా ఎస్సీ ల వర్గీకరణ కూడా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని ఆయన తెలిపారు.పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం, మద్యాహ్నం భోజనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.పదేళ్ళ తరువాత బడుగు బలహీన వర్గాల పిల్లలు ఆశ్రయం పొందే ప్రభుత్వ హాస్టల్ లలో కాస్మోటిక్ చార్జీలను 200 శాతం, డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ... జ్ఞానాన్ని పెంపొందిచేందుకు వీలుగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలంటే విద్య ద్వారానే సాధ్యమని దీనిపై ఎక్కువ శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాల్లో ఎన్నో ఉన్నత పదవుల్లో ఉండి హరిత విప్లవ ఉద్యమం, ఇండియా పాకిస్థాన్ యుద్ధ సమయం ప్రధాన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... ప్రజలందరికీ సమాన అవకాశాలు కలగాలని ఎంతో మంది మహనీయులు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొనమే కాకుండా ప్రత్యక్షంగా ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహా వ్యక్తిగా ఆమె కొనియాడారు. పోలీస్ శాఖ పరంగా నిస్వార్ధంగా ప్రజలందరికీ సేవలు చేస్తామని ఆమె అన్నారు.ముందుగా బిజెఆర్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, ఎమ్మెల్యే యాదయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎస్సీడి డబ్ల్యూఓ జైపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి రామచంద్రయ్య, పుష్పా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి -- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఏప్రిల్ - 05:(లోకల్ గైడ్)మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అదనపు కలెక్టర్ కోనియాడారు. చిన్న తనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని, అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రి గా పని చేశారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళు జీవితాన్ని గడిపారని అన్నారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



(లోకల్ గైడ్ న్యూస్):ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో నిర్వహించే ప్రజావాణి నేడు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ జిల్లా బాసర,ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.తదుపరి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని,ప్రజలు,దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## మహనీయుని నివాళ్ళు అర్పించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.



పెద్దపల్లి ఏప్రిల్.5(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం రోజున జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం గారి 119వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం వారి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆరోగ్యం నిలకడగానే ఉంది...

జోనల్ అధికారి సిహెచ్ గిరిజ...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శనివారం రాత్రి జరిగిన ఘటనపై,ప్రిన్సిపల్ సిబ్బంది,విద్యార్థినుల నుండి పూర్తి వివరాలు సేకరించినట్లు జోనల్ ఆఫీసర్ సిహెచ్ గిరిజ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇద్దరు బాలికల మధ్యన ఉన్న మనస్పర్థల కారణంగా ఈ సంఘటన జరిగిందని,ఇందులో మేనేజ్మెంట్ తప్పు ఉన్నట్లుగా భావించలేమని ఆమె పేర్కొన్నారు.సంఘటన జరిగినప్పుడు పాఠశాలలో ఇంచార్జి ప్రిన్సిపల్ ఇతర సిబ్బంది,కొంతమంది పేరెంట్ కమిటీ సభ్యులు కూడా అక్కడే ఉన్నారని తెలిపారు.ఇద్దరు బాలికల మధ్య వారికి ఉన్న వ్యక్తిగత కారణాలవల్ల మాటలతోనే పోట్లాడుకుంటున్న సమయంలో ఒక బాలిక తాత్కాలిక ఆవేశంతో ద్రావణాన్ని సేవించినట్టుగా తెలియవచ్చిందన్నారు.సంఘటన జరిగిన వెంటనే ఉపాధ్యాయ సిబ్బంది సత్వరమే స్పందించి,చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి,ప్రాథమిక చికిత్స చేయించారని తెలిపారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారని,ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరంగా కోలుకుందని,మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయబడినందున,తల్లిదండ్రుల సంరక్షణలోనే బాలికను వారి ఇంటి వద్దనే ఉంచామని తెలియజేశారు.చిన్న విషయాన్ని పెద్దదిగా ఊహించుకోవడం వల్లనే,ఈ స్థాయిలో ప్రచారం జరిగిందని,కానీ ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉన్నందున ఈ విషయం ఇంతటితో వదిలివేయాలని ఆమె సూచించారు.తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని అనవసరంగా ప్రచారం చేస్తున్నారని మదన పడుతున్నారని జోనల్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## అల్వాలలో పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొనడం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 05:మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో మాల కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు చైర్మన్ వెంకటయ్య గారిని ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న కుల సంఘ సభ్యులు శాలువాతో సన్మానం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాధితురాలు దగ్గరికి వెళ్లి ఫస్ట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఎస్ఐ హరిప్రసాద్



వనపర్తి (లోకల్ గైడ్) ఏప్రిల్ .....05వనపర్తి పట్టణం నర్సింగాయి పల్లి దగ్గర ఉన్న జి ఎన్ టి యు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున అమ్మాయిని ఇంస్టాగ్రామ్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి అసభ్యకరమైన మెసేజ్ లు, ఫోటోలు పెట్టి గత కొంతకాలం నుండి వేధిస్తుండడంతో అమ్మాయి ఎస్సై కి ఫోన్ చేయడంతో ఎస్ఐ బాధితురాలు దగ్గరికి వెళ్లి అట్టి అమ్మాయితో ఫిర్యాదు తీసుకొని అక్కడే ఫస్ట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి బాధితురాలికి అక్కడే అందజేయడం జరిగింది. ఎవరైనా ఏదైనా సంఘటన జరిగి పోలీస్ స్టేషన్ కు రాలేని సమక్షంలో ఫోన్ కాల్ ద్వారా సమస్యను చెప్పినట్లయితే వారి దగ్గరికి వచ్చి వారి దగ్గర నుండి ఫిర్యాది తీసుకొని ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తాం అనంతరం ఈ సందర్భంగా టౌన్ ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ... వనపర్తి పట్టణ పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ ఆర్ ఐ నమోదు చేస్తారు. ఆయన అన్నారు

## భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం ఆశయం గొప్పది - బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పీ. కార్తీక్ రెడ్డి.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ):భారతదేశ ఉప ప్రధాని, సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయం ఎంతో గొప్పదని బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి కార్తీక్ రెడ్డి అన్నారు. ఆరాంఘర్ చౌరస్తా నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... స్వతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలనలో అనేక సంస్కరణలను రూపొందించారన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి అతిథిగా విచ్చేసే పెద్దలకు ఈ వేదిక ద్వారా ప్రజల సమస్యలను, బాబు జగ్జీవన్ రామ్ రూపొందించిన సంస్కరణలో ఈ ప్రభుత్వం చేస్తున్న లోటుపాట్లను వారి దృష్టికి తీసుకొద్దామని ఆలోచించాము. అయితే ఈ ప్రభుత్వ పెద్దలు ఎవరు కార్యక్రమానికి రాకపోవడం దురదృష్టకరమన్నారు. మనమంతా బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా ఆరాంఘర్ చౌరస్తాలోని స్థానిక నాయకులతో కలిసి బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎన్ రాము యాదవ్, ముక్రం ఖాన్, యాదయ్య, గుమ్మడి కుమార్, అక్యం రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, వెంకటస్వామి, తెప్ప అరుణ , సానం శ్రీనివాస్ గౌడ్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు శంకర్రావు, గుంటి సురేష్, డి రమేష్ ముదిరాజ్, పచ్చ నర్సింగ్ రావు, ఆర్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లి చీర్కపల్లి రైతు దీక్షలు చరిత్రలో నిలిచిపోతాయి

హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించిన మాజీ మంత్రివర్యులు



వనపర్తి జిల్లా ఏప్రిల్ 05(లోకల్ గైడ్) ఈ నెల 9వ తారీఖు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాటానికి సంఘీభావంగా వస్తున్నారని రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలి అని శ్రేణులను సమన్వయం చేస్తూ నిరంజన్ రెడ్డి గోపాలపేట, బుద్దారం,రెవెల్లి రైతు దీక్షా శిబిరం మరియు ఏదుల గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు అనుకూలంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని కానీ సొంత ప్రయోజనాల కోసం ప్రజల వ్యతిరేకిస్తున్న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. 98 రోజులుగా రైతులు మాప్రాంతములో భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేమని ఏదుల రిజర్వాయర్ నుండి కేవలం ఒక తూము ద్వారా మా ప్రాంతం సస్యశామలం అవుతుందని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేయడం వల్ల పూర్తిగా నష్టపోతామని రైతులు స్పష్టం చేస్తున్న ఇక్కడి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సొమ్ము లూటీ చేయడానికి మొండివైఖరి అవలంభిస్తున్నారని దుయ్యబట్టారు.ఈ ఉద్యమం రాష్ట స్థాయిలో తీసుకుపోవడానికి రైతుల పక్షాన పోరాడడానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు అండగా నిలవడానికి బహిరంగ సభ లో గర్జించబోతున్నారని కాబట్టి రైతులు,ప్రజలు,పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.నిరంజన్ రెడ్డి దీక్షా శిబిరం సందర్శించిన అనంతరం హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించి నాయకులకు తగు సూచనలు ఇచ్చారు.




## పినపాకలో ఘనంగా ఈస్టర్ ర్యాలీ నిర్వహణ భారీగా పాల్గొన్న పాస్టర్లు, బిలీవర్స్




బయ్యారం : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతంపేట నుంచి బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఆదివారం పినపాక మండలం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఎస్ మార్కు నాయకత్వం వహించారు. ఈ ర్యాలీలో పినపాక, సీతంపేట, బయ్యారం, భూపాలపట్నం, సేగెర్సల, చంచుపల్లి, మద్దెలగూడెం గ్రామాల నుండి పాస్టర్లు, బిలీవర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా “యేసు మరణాన్ని జయించి తిరిగి లేచాడు”, “ఖాళీ సమాధి జీవ సాక్ష్యం”, “మృత్యుంజయుడు యేసుక్రీస్తు” వంటి నినాదాలతో భక్తులు ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ర్యాలీ సీతంపేట నుంచి ప్రారంభమై బయ్యారం క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. అధ్యక్షులు పాస్టర్ ఎస్ మార్కు తెలిపిన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఈస్టర్ పండుగ క్రైస్తవులకు ఆశ, విజయం, నూతన జీవితం యొక్క ప్రతీకని, యేసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థానం పొందడం ద్వారా ప్రపంచానికి శాశ్వత జీవితం మార్గాన్ని చూపించారని, ప్రేమ, క్షమ, సేవ అనే విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని, ద్వేషం, హింసలకు దూరంగా ఉండి శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని,సమాజంలో బలహీన వర్గాలకు అండగా నిలవడం ప్రతి విశ్వాసి బాధ్యతని, యేసుక్రీస్తు చూపిన మార్గంలో నడిస్తే జీవితం ధన్యమవుతుందని ర్యాలీలో పాల్గొన్న వారికి, భక్తులకు సందేశాన్ని అధ్యక్షులు మార్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాస్టర్ ఎస్. మార్కు, ఉపాధ్యక్షులు ఆర్. పేతురు, కమిటీ సభ్యులు ఎస్. విజయ్ కుమార్, పవన్, ప్రసాద్, లూకా, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల పాస్టర్లు, విశ్వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి బాసర పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్):రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులతో కలిసి ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేపటి ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత ప్రదేశాల్లో భద్రతా అధికారులకు వివరించారు.అనంతరం ఆలయ ఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి, అధికారులకు వారి బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.భద్రతా విభాగం అధికారులు మాట్లాడుతూ, ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను కచ్చితంగా నిర్వర్తించాలని, పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



వనపర్తి రూరల్ (లోకల్ గైడ్) ఏప్రిల్...05 సమసమాజ స్థాపనకు బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి దేశానికి ఆదర్శమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ రేట్ లో బాబు జగ్జీవన్ రామ్119 జయంతి వేడుకకు చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలో దళిత జాతిలో పుట్టి కష్టపడి చదువుతూ విద్యార్థి దశలోనే నాయకత్వం వహిస్తూ నాయకునిగా ఎదిగారని అన్నారు.భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ అనేకమార్లు జైలుకు వెళ్లారని అన్నారు.భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అతి చిన్న వయసులో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధాని గా పనిచేశారని తెలిపారు. స్వాతంత్రం వచ్చినంక దేశంలో ఆకలి చావులు ఎక్కువగా ఉన్న సమయంలో ఇందిరా గాంధీ తెచ్చిన విప్లమాత్మక నిర్ణయాలతో ఏకీభవించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసే దేశంలో ఆకలి చావులను అరికట్టేందుకు చాలా కృషి చేశారని తెలిపారు. ఇందిరా గాంధీ పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ ను విడదీసి సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు. ఒక మంత్రిగా జీవితంలో ఉన్నతమైన గౌరవం బాబు జగ్జీవన్ రామ్ కి దక్కింది అని అన్నారు. ఒక్కని ఒక సందర్భంలో కాంగ్రెస్ పార్టీని ఎదిరించి మొనార్జీ దేశాయ్ నాయకత్వంలో పనిచేశారని తెలిపారు. భారతదేశంలో అంటరానితనాన్ని అనేక రుక్మతలను ఒక విద్య వల్లనే అరికట్టవచ్చుని అని అన్నారు. భారతదేశంలో దళితుల ఐక్యతకు కాంగ్రెస్ పార్టీ యే పని చేసిందని రేపటి రోజు కూడా దళితుల బాగుకోరేది కాంగ్రెస్ పార్టీ యే అని అన్నారు.సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం పోరాడారని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మన్యం, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ మాధవి , వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ , కౌన్సిలర్స్ బండారి విజయలక్ష్మి, మహేశ్వరి, సౌమ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,అబ్దుల్లా , నందిమల్ల రామ్, ద్వారాపోగు విజయ్ బాబు, సిరివాటి సురేష్,ఎంట్ల రవి , నందిమల్ల సందీప్ ,రాంజీ నాయక్,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,పలువురు సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



## భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో ముందుకెళ్లాలి- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ అరాంఘర్ చౌరస్తా, రాజేంద్రనగర్ బుద్వేల్ చౌరస్తాల్లో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధుడిగా,



సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రాం భారతదేశానికి అఖండ భారత వారికి విశేష సేవలు అందించారన్నారు. ఈ మహనీయుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వారిని సదానంద్, టి చిన్న, ఇతర నాయకులు కోరిని శ్యామ్, పోతురాజు యాదయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

## సీఎం బాసర క్షేత్ర పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు

500 మందితో పకడ్బందీ పోలీసు బందోబస్తు

సీఎం బందోబస్తునుద్దేశించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5. (లోకల్ గైడ్ ): రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ పర్యటన సందర్భంగా, లిబాసర గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఉద్దేశించి మాట్లాడారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బందోబస్తునుద్దేశించి మాట్లాడుతూ...**

విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బందికి విధులపై స్పష్టమైన సూచనలు, దిశా నిర్దేశాలు జారీ చేశారు. బాసర ఆలయ పరిసరాల్లో పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పర్యటన మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు.అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు.డ్రోన్ కెమెరాలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని తెలిపారు.రూట్ సెక్యూరిటీ, కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డిఎస్పీలు రాములు, శ్రీనివాస్,ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు,పోలీసు అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి అద్వితీయ.

- యువత జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి.
- గ్రామ సర్పంచ్ డివై నరసింహులు.



లోకల్ గైడ్/ తాండూర్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి అద్వితీయమని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై. చిన్న నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని,పెద్దేముల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ డివై నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్, పలువురు యువకులు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ముఖ్యంగా ఆయన ఉప ప్రధానిగా ఉన్నప్పుడు అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అదేవిధంగా అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు , కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి, దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.కాగా తన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే నిజమైన నివాళులు అర్పించినట్లు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డి వై ప్రసాద్, వార్డు సభ్యులు మల్లయ్య, వెంకటకృష్ణ, అంజయ్య, కారోబార్ నర్సిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు సత్తార్ ఖాన్, యువకులు కె .బాలరాజ్, ఏం. బాలరాజు, దావీద్, అనిల్, రంగప్ప, బి కృష్ణ, అనంత్ రాజ్, పి రాజు, బి. అంజి, ఎం శ్రీకాంత్, అనిల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత. - పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.





లోకల్ గైడ్/తాండూర్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పెద్దేముల్ ఎస్సై ప్రశాంతవర్ధన్ తెలిపారు. ఆదివారం మధ్య రాత్రి అందజా 2 గంటల ప్రాంతంలో కొండాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న విశ్వాసనీయ సమాచారం మేరకు ట్రాక్టర్ను అడ్డగించి అనుమతి పత్రాలు కోరగా, ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని ఎస్సై స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక ట్రాక్టర్ తో పాటు యజమాని పైన కూడా కేసు నమోదు చేస్తామని అన్నారు. ఇసుక కోసం తప్పకుండా ప్రభుత్వ అనుమతులు పొందాలని సూచించారు.

## కళ్ళ ముందే ప్రమాదం.. నిద్రలో విద్యుత్ శాఖ అధికారులు.

- పెద్దేముల్ గ్రామంలో విద్యుత్ తీగల నేల మట్టం.
- రెండు నెలలుగా పట్టించుకోని విద్యుత్ అధికారులు.
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు.

లోకల్ గైడ్/తాండూర్: కళ్ళముందే ప్రమాదం పొంచి ఉన్న విద్యుత్ అధికారులు మాత్రం నిద్రమత్తులో



ఉన్నట్లు వ్యవహరించడం స్థానికులను ఆందోళన గురిచేస్తుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..పెద్దేముల్ నుంచి కోటపల్లి వెళ్లే మార్గంలో గల “ఇదమ్మ గుడి, జితేందర్ రెడ్డి పొలంకు ఎదురుగా విద్యుత్ తీగలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి.ఇందుకు సంబంధించి పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం. ఇదే మార్గం గుండా వందల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా పశువులు, జంతువులు, మనుషులు సైతం ఈ మార్గం గుండా వెళ్తుంటారు. ఆదమరిస్తే గనుక కచ్చితంగా ప్రాణాలు పోయే ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదం పొంచి ఉందని విద్యుత్ అధికారులకు తెలిసిన కూడా రెండు నెలల నుంచి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే నేలకొరిగిన విద్యుత్ తీగలను పైకి కట్టాలని డిమాండ్ చేశారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలింపు: దుబ్బాకలో టాస్క్‌ఫోర్స్ మూడు ట్రాక్టర్లు పట్టివేత



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 06: దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దచీకొడు గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను టాస్క్‌ఫోర్స్ బృందం, దుబ్బాక పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు భూంపల్లి మండలం బొప్పాపూర్అక్బర్‌ఖాన్ వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న సమయంలో ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో గవ్వల



సుధాకర్ (డ్రైవర్ & యజమాని), ఎదుగల్ల ప్రభు (డ్రైవర్), పర్ష యాదగిరి (యజమాని), విష్ణువర్ధన్ (డ్రైవర్), అరిగె కృష్ణ (యజమాని) ఉన్నారు. ఈ కేసులో నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, సమాచారం ఉంటే వెంటనే టాస్క్‌ఫోర్స్ నెంబర్ 8712667447కు తెలియజేయాలని ఆయన సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనుమతి లేకుండా వాగులు, చెరువుల నుంచి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రకృతి సంపదను రక్షించడం అందరి బాధ్యత అని ఎస్ఐ హెచ్చరించారు.

## డాలరోహణ వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్: కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి మనుమరాలు "విదాత్రీ" డాలరోహణ వేడుకలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ క్రమంలో చిన్నారిని ఆశీర్వదించారు. అంతకుముందు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలో ఆదివారం భారత మాజీ ఉప ప్రధానమంత్రి, ప్రముఖ సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యుదయానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ చంద్ర ప్రియా అనిల్ హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో డీజేలు, ఆటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో



పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి కృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవీందర్, ముఖ్య సలహాదారులు ఉదయ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశం, మర్పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు యాదగిరి, ఆశయ్య, రమేష్, ఆనందం, బాబు రావ్, భరత్ కుమార్, యశ్వంత్ యువత, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని కల్వరి ఆలయంలో ఘనమైన ఈస్టర్ సూర్యోదయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్: ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని పురస్కరించుకుని జరుపుకునే ఈస్టర్ వేడుకల్లో భాగంగా, ఏప్రిల్ 5వ తేదీ (ఆదివారం) హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉన్న కల్వరి ఆలయంలో ఒక భారీ ఈస్టర్ సూర్యోదయ ప్రార్థన సేవ జరిగిందివిశ్వాసులలో నిరీక్షణ, విశ్వాసం మరియు నూతన జీవిత సందేశాన్ని వ్యాప్తి చేసే లక్ష్యంతో, "యేసు పునరుత్థానం చెందారు" అనే ఇతివృత్తంతో ఉదయకాల ఆరాధన ఉదయం 4:00 గంటలకు ప్రారంభం కానుంది. ప్రఖ్యాత పాస్టర్ డాక్టర్ పి. సతీష్ కుమార్, పునరుత్థానం యొక్క ప్రాముఖ్యతను మరియు మరణంపై జీవితం సాధించే విజయాన్ని నొక్కిచెబుతూ ఈస్టర్ సందేశాన్ని అందించారు. నిర్వాహకుల ప్రకారం, భక్తులు వేర్వేరు సమయాల్లో పాల్గొనేందుకు వీలుగా, రోజంతా ఉదయం 4:00 గంటలకు, 4:29 గంటలకు, 9:00 గంటలకు, మధ్యాహ్నం 12:00 గంటలకు మరియు సాయంత్రం 6:00 గంటలకు మొత్తం ఐదు ఆరాధన సేవలు నిర్వహించ బడ్డాయి. క్రైస్తవ విశ్వాసంలో ఈస్టర్ యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ, ప్రతి సెషన్‌లో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన గీతాలు మరియు ఆధ్యాత్మిక ప్రసంగాలు జరిపినారుఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు, దీంతో ఇది నగరంలోని ప్రధాన ఈస్టర్ వేడుకలలో ఒకటిగా నిలుస్తుంది. ఆశ, పునరుద్ధరణ మరియు శాశ్వత జీవితానికి ప్రతీక అయిన ఈస్టర్ యొక్క నిజమైన స్ఫూర్తిని అనుభూతి కలిగిందని ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమం




హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్05(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా సాధన ఎంతో ముఖ్యమని, ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి యోగా వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సిహెచ్‌ఓ రాజిరెడ్డి, ఉప కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ గోపాల్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, యోగా గురూ హనుమంతు, వాకర్ల, సైకిల్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## వంద ఏళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు ని ఆదరించండి

### సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు

రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): దేశంలో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావులు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి పదవ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి అని ఈరోజు రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని హైదర్గూడా ఉప్పరపల్లి లో ఇంటింటికి సిపిఐ మాస్ క్యాంపెనింగ్ నిర్వహించారు. రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతనఏజరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని, వామపక్ష ప్రజాతంత్ర పురోగమి శక్తులు కోరుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారన్నారు. అందుకోసం శ్రేయోభిలాషులు, వ్యాపారస్తులు, కార్మికులు, ఉద్యోగస్తులు, రైతులు అన్ని రంగాల ప్రజలు తమ వంతుగా విరాళాలు అందించి పోరాటాలకు పార్టీకి చేయూతన ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్ భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మునీశ్వరి మండల ఉపాధ్యక్షులు కుకునూరు వాణి మండల కౌన్సిల్ సభ్యులు ఎండి సాబీర్ పాండు మౌనిక జ్యోతి, ఊర్మిళ, శాలిని అనిత, సునీత మధు సిహెచ్ నర్సిరెడ్డి లింగారెడ్డి గంగారం దర్శనాల శ్రీనివాస్ రామచందర్ నాగార్జున కార్యాలయం కార్యదర్శి జి సత్యం ఏ ఐ టి యూ సి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా సీనియర్ కామ్రేడ్స్ శాంతమ్మ లిఅఖిల భారత యువజన సమైక్య ఏ ఐ వై ఎఫ్ మండల నాయకుడు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నిక పూర్తిగా అప్రజాస్వామికం నాయకుల మధ్య మాటల యుద్ధం కార్యకర్తల హెచ్చరికలు,

### రాజకీయంగా వేడెక్కిన ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5(లోకల్ గైడ్) ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల నందు అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రిక సమావేశములో .. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి , కౌన్సిలర్లు మాట్లాడుతూ..గత 51 రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నిక వాయిదా ఏదైతే ఉన్నదో నిన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సెలర్స్ చైర్మన్ & వైస్ చైర్మన్ ఎన్నికను బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కొంత మంది కౌన్సిలర్ల పైన కొన్ని అభియోగాలు లు ఉన్నందున వారిపైన పిర్యాధులు ఉన్నందున వారిపైన తీర్పు వచ్చేవరకు ఎన్నికను వాయిదావేయమని ఎన్నికల అధికారులను కోరగా వారు ఎన్నికను చేస్తామని అధికారులు చెప్పడముతో ..మా కాంగ్రెస్ పార్టీ కౌన్సెలర్స్ వాక్ అవుట్ చేయడము జరిగింది. తదన్తరము మాజీ ఎమ్మెల్యే తనయుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ( బంటీ ) , ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్దేశించి తొడలు కొడుతూ మాట్లాడుతూ ...బిడ్డ , కొడకా అరేయ్ లాంటి పదాలు అనడుము మీ అహంకారానికి నిదర్శనము అని మీ తండ్రి వయసుకు సమానములు అయినా ఎమ్మెల్యే అనే స్థాయి మీది కాదు అని , బంటీ ఎమ్మెల్యే కి బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము మరియు మాజీ ఎమ్మెల్యే మీ స్వంత గ్రామములో సర్పంచ్ గ మరియు సహకార బ్యాంకు చైర్మన్ గ కూడా ఓడిపోయినా మీరు మా ఎమ్మెల్యే ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు మీ కొడుకును మీరు కంట్రోల్లో పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నము అని అన్నారు . రంగారెడ్డి జిల్లా లోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గము లో ప్రజలు నలభై వేలకు పై చిలుకు మెజారిటీతో గెలిపించి ఇబ్రహీంపట్నం గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని నిరూపించారని మరియు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కూడా కేవలము 35 ఓట్ల లోపు ఐదుగురు కౌన్సిలర్లను కోల్పోవడముజరిగింది .మొత్తము మీద బిఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకు కంటే మూడువేల ఐదువందల ఓట్లు ఎక్కువగానే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఇబ్రహీంపట్నం లో బలంగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సారథ్యములో నియోజకవర్గము లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియచేసారు . ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నుకోబడ్డ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి

విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి

ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -05:లోకల్ గైడ్ :విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్ల ను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం ఆదివారం విద్యార్థులకు అందించుటకు వండుతున్న ఆహారాన్ని బగారా రైస్, మటన్ కూరను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా ఇంకుడుగుంతను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ స్థలంను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇప్పటి వరకు వ్రాసిన పరీక్షల వివరాలను అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని, చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు తేవాలని, మరో రెండు ఎగ్జామ్స్ ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్దం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, ఉన్న మరో రెండు పరీక్షలకు ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పరీక్షలు నెల రోజుల పాటు నిర్వహిస్తున్నారని, పరీక్షల మధ్య ఎక్కువ రోజుల సమయం రావడం వలన విద్యార్థులకు మంచి వెసులుబాటు కల్గిందని అన్నారు. విద్యార్థుల కెరీర్‌లో పదవతరగతి, ఇంటర్ ముఖ్యమైన దశలని, ఏకాగ్రతతో సిద్దమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, గొప్ప స్థాయికి చేరుకోవాలని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, కొన్ని సందర్భాలలో విఫలం అయిన మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ అనుకున్న రంగాలలో మంచి స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే, ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మంచి నిద్ర ఉండాలని, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి , జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం అర్బన్ మండల ఎంఈఓ శైలజ లక్ష్మీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రాంను ప్రధానమంత్రి కాకుండా చేసింది ఆ కులాలే అంబేద్కర్ కలలు కన్న రాజకీయ సమానత్వాన్ని సమాధి చేసింది రెండు మూడు ధనిక భూస్వామ్యకులాలే!

### -ఆ కులాల ఎత్తుగడల్ని తిప్పికొట్టాలంటే కాన్షీరాం మార్గమే శరణ్యం




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అధ్యక్షతన హైదరాబాద్‌లోని డౌన్‌టౌన్ మాల్‌లోని మీడియా సెంటర్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డా. జె. పూర్ణచంద్రరావు, మాజీ డీజీపీ, ఘా×దీ్రా నేషనల్ కోఆర్డినేటర్ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ వారసత్వం, అలాగే భారత ప్రజాస్వామ్యంలో రాజకీయ సమానత్వం సాధించే విషయంలో బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలకు కొనసాగుతున్న సవాళ్లను ప్రస్తావించారు డా. పూర్ణచంద్రరావు తన ప్రసంగంలో జగ్జీవన్ రామ్ కేవలం జాతీయ స్థాయి నాయకుడు మాత్రమే కాదు అత్యంత సమర్థుడైన పరిపాలనా దక్షుడైన బహుజన మహానేత అని పేర్కొన్నారు. అణగారిన వర్గం నుండి ఎదిగి దేశంలోని అత్యున్నత పరిపాలనా స్థాయికి చేరిన ఆయన జీవితం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు ఆదర్శనీయమని అన్నారు. 1977లో ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు జగ్జీవన్ రామ్ ను రెండు మూడు ధనిక భూస్వామ్య కులాల నాయకులు అడ్డుకున్నారని , ఆ పదవి మొరార్జీ దేశాయ్ కి ఆ తరువాత జాట్ కులస్థుడైన చరణ్ సింగ్ కి దక్కిందని పేర్కొన్నారు. ఒక మాదిగ కులస్తుడు ప్రధానమంత్రి కాకూడదని



భారత రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి , జనతా పార్టీ లోని భూస్వామ్య కులాల నాయకులు అడ్డుకున్నారని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ కులాల నాయకులు ప్రధానమంత్రి , ముఖ్యమంత్రి పదవులకు ఎదగడం రెండు మూడు ధనిక భూస్వామ్య కులాలు సహించవని అన్నారు. చరిత్రను పరిశీలిస్తే ఇలాంటి సంఘటనలు ఒక్కటి రెండు కావని, దామోదరం సంజీవయ్య గారి ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఆయన పార్టీని బలపరిచి ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ, నీలం సంజీవని రెడ్డి ఇతర రెడ్డి నాయకులు ఆయనను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా అధికారంలో కొనసాగనివ్వలేదని తెలిపారు. అణగారిన వర్గాల నాయకులు ఎదగడానికి అవకాశం ఇస్తారు కానీ అధికారంలో నిలదొక్కుకునే స్థాయికి చేరనివ్వరు ఆయన అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందిస్తూ, తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన కే. చంద్రశేఖర్ రావు ఆ హామీ తుంగలో తొక్కిన విషయాన్ని, అలాగే ఉప ముఖ్యమంత్రి టి. రాజయ్య ను మెరుపు వేగంతో కారణం చెప్పకుండా తొలగించిన తీరును ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రి గా ఉండి ఎస్సీ వర్గానికి చెందిన అప్పటి ఉప ముఖ్యమంత్రి కే. నారాయణ స్వామి చులకనగా చూసిన విషయాన్ని గుర్తుచేశారు. అనునిత్యం బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం నాయకులు రెడ్డి కమ్మ వెలమ కులాల నాయకుల చేతుల్లో అవమాన పడుతున్నారని అన్నారు. రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎస్సీ ఎస్టీ నాయకులు సరైన గౌరవం, నిజమైన అధికార భాగస్వామ్యం లేదని ఆయన అన్నారు. పరిపాలనలో నిర్మాణాత్మక అసమానతలపై మాట్లాడిన ఎస్సీ నాయకులకు సాధారణంగా ప్రభావం తక్కువగా ఉండే శాఖలు ఇస్తూ, హోం, ఫైనాన్స్ వంటి లక శాఖలు కమ్మ రెడ్డి వెలమ నాయకుల వద్దనే ఉంచుకుంటారని, ప్రజలను మభ్యబెట్టటానికి హోమ్ వంటి శాఖలు బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలకు ఇచ్చినా ఆ శాఖల అధికారాన్ని ముఖ్య మంత్రి వద్దనే ఉంచుకుంటారని అన్నారు. ముస్లిం అయిన హోమ్ మంత్రిని కెసిఆర్ తన ఆఫీస్ కి రానివ్వలేదని, పోలీస్ సిబ్బంది చేత హోమ్ మంత్రి ని ఆపుచేయించారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్. అంబేద్కర్ కూడా కేంద్ర మంత్రి గా తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, కుల వివక్ష సమస్య ఎంత లోతుగా ఉందో తెలియజేశారు. జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పిస్తూ, ఆయనను స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ నిర్మాణకర్త, నిష్పక్షపాత పరిపాలకుడు, 1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రి, వ్యవసాయ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడిగా కొనియాడారు. ఆయన నిష్కళంక ప్రజాసేవ భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని తెలిపారు. భారత ప్రజాస్వామ్యం మరింత సమానత్వ దిశగా సాగాలని, రాజకీయ అధికారంలో నిజమైన భాగస్వామ్యం బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలకు రావాలని, ప్రాతినిధ్యమే మాత్రమే కాకుండా నిజమైన అధికారాన్ని పొందే విధంగా మార్పులు రావాలని పిలుపునిచ్చారు. బహుజన వర్గాలు ఏకమై, తమ స్వంత రాజకీయ శక్తిని నిర్మించుకొని, జగ్జీవన్ రామ్, కాన్షీరామ్ మరియు అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పూర్ణచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ముగ్గురు మహానాయకులను గురించి ప్రస్తావిస్తూ అంబేద్కర్ పీడిత వర్గాల విముక్తికి మేధోపరమైన , రాజ్యాంగపరమైన పునాది వేశారని, కుల వ్యవస్థ అత్యంత దుర్మార్గమైన దోపిడీ విధానమని , చట్టపరమైన మార్గాల్లో హక్కులు, గౌరవం, సమానత్వం సాధించాలని సామాజిక మార్పు దిశగా కులనిర్మూలనకై పని చేయాలని పిలుపునిచ్చారన్నారు .జగ్జీవన్ రామ్ రాజకీయ పార్టీల్లో పనిచేస్తూ వెనుకబడిన వర్గాలకు పరిపాలనలో ప్రాతినిధ్యం భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారని చెప్పారు. రాజకీయ ఇంజనీర్‌గా బహుజన వర్గాలను ఏకీకరించి స్వంత రాజకీయ పార్టీ గా మలచి ఎన్నికలలో బలంగా పోరాడారని, సంఖ్యాబలాన్ని రాజకీయ అధికారంగా మార్చుతూ, భారత ప్రజాస్వామ్య దిశను ప్రభావితం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నాయకులు మానేకర్ విజయ నీలి, కె.వెంకటెశ్వర్లు కె శ్రవణకుమార్ , ఎరమల శివరాజ్ , ఆర్పి ఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , చిలుక శివకుమార్ , ఆఈశ్ఘ్బ్ఫ్ ట్రెజరర్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు...

# సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ .

నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్). సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన వర్గాల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతంత్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని , కార్మిక , రక్షణ ,వ్యవసాయ శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశమని, ఆయన ఆశయాలు ఆదర్శం గా తీడుకొని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి ఆశయాలకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు .22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్మిక చట్టాలను తీసుకురావడమే కాకుండా, ఇండో -పాక్ యుద్ధంలో చతుతను చాటారని తెలిపారు. చదువు కుటుంబానికి, సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులు ఆలోచించాలన్నారు. ఉన్నత చదువులు చదవాలని, సమాజాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాదో ఆలోచించాలని, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, హాస్టళ్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉపయోగించుకోవాలని, సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చెప్పారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు వున్న కైలాస్ నేత, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్పాక నరేందర్, పెరికా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏడుకొండలు, పెరిక స్వాతి, శ్రీనివాసరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ ,కత్తుల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి,దుప్పల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, ధనలక్ష్మి ,సైదులు, కాటం శివ తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.అంతకుముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



# పట్టుదలతో కృషి చేస్తే జాతీయ స్థాయిలో రాణించవచ్చు: రిటైర్డ్ పి ఈ టి ఆంజనేయులు




నారాయణపేట ఏప్రిల్ 5(లోకల్ గైడ్): పట్టుదలతో కృషి చేస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని రిటైర్డ్ పి ఈ టి ఆంజనేయులు అన్నారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలను ఆంజనేయులు ప్రారంభించి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే శ్రద్ధతో పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థాయి కి ఎదగవచ్చని అన్నారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఈ నెల 11,12 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో 25 మంది అథ్లెట్స్ పాల్గొంటారని తెలిపారు.క్రీడాకారులు 100,200,300,500,800,1500 మీటర్ల పరుగు పందెం,హైజంప్,లాంగ్ జంప్,షాట్ పిట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి రిటైర్డ్ పి ఈ టి ఆంజనేయు లు ను ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ లు హారికా దేవి,భరత్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి .

.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్). రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్" ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు . నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశురాం తదితరులు ఉన్నారు.

# మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాలనగర్ డివిజన్

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో బాలానగర్ చౌరస్తాలో వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళిని అర్పించారు





కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా బాలనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో బాలానగర్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తాలో వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళిని అర్పించిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్పా రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు దీ.సంజీవరావు, పులి శివ గౌడ్, బాల నరసింహ, ఆకుల నరేందర్, గజానంద్ శేఖర్, శివ, సత్యపాల్ రెడ్డి, ముప్పూరి బాలరాజు, మాదారి శీను, సదా గౌడ్, రవీందర్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ అర్షద్ సోను, ఆ మహనీయునికి నివాళులు అర్పించిన అనంతరం. మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ జయంతి రోజున జరుపుకునే "సమతా దివస్" సందర్భంగా, సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం కోసం దళిత నేత బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆయన, నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు ఎదిగిన మహనీయుడు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 5:(లోకల్ గైడ్) దామరా గిద్ద మండలంలోని మొగల్ మడ్కా గ్రామంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశానుసారం గ్రామనికి చెందిన కుర్వ బుడ్డోళ్ల ఎల్లప్ప -పెద్ద మొగులమ్మ మొదటి ఇందిరమ్మ ఇల్లును ఆదివారం నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అర్ సదాశివ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇల్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తు న్నాదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయ పునర్నిర్మాణకి 225 కోట్లు కేటాయించడం హర్షనియం

ఒకేసారి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతే

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (లోకల్ గైడ్): బాసర ఆలయ పునర్నిర్మాణం మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం 225 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు జీవో విడుదల చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం తన నివాసంలో ప్రభుత్వం జీవో విడుదలచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరినప్పటికీ అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర విషయంలో రెండుసార్లు అధికారులతో సమీక్ష నిర్వహించడం, ఒకేసారి 225 కోట్లు నిధుల విడుదల చేయడం పట్ల ఆయనకు నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు చెప్పారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన అమ్మవారి పుణ్యక్షేత్రం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి దృష్టి సారించడాన్ని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారన్నారు. 225 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం, రాజ గోపురాల నిర్మాణం, కోనేరు ఆధునికరణ, రోడ్ల విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ కు 327 కోట్ల నిధులు ఖర్చవుతాయని తనికెళ్ల ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ కంపెనీ అంచనాలు తయారు చేసిందన్నారు. అమ్మవారి క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు శంకుస్థాపనకు రావడం, తన మనవడికి అక్షరాభ్యాసం ఇక్కడే చేయించడం ఆనందంగా ఉందన్నారు. గత పాలకులకు కనువిప్పు కలిగేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమానికి పెద్ద మొత్తంలో భక్తులు తరలి రావాల్సిందిగా కోరారు. అనంతరం భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సీనియర్ నాయకులు సాంప్లీ రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము మాట్లాడుతూ బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. పదేపదే శాసనసభలో ప్రస్తావించడం, ముఖ్యమంత్రిని కలవడంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో గత పది సంవత్సరాల కాలంలో బాసర ఆలయ అభివృద్ధిని పట్టించుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యమన్నారు.

# ఘనపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గ్రామ ఉప సర్పంచ్ తాళ్లపల్లి పరిశ్రమలు గౌడ్



హుస్నాబాద్ ,ఏప్రిల్ 5 లోకల్ గైడ్: నంగునూర్ మండలం ఘనపూర్ గ్రామంలో ఆదివారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తాళ్లపల్లి పరిశ్రమలు గౌడ్ మాట్లాడుతూ...తన ప్రమాణ స్వీకారం రోజు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి 50వేల రూపాయల ఖర్చుతో ఈరోజు ఊరుకు నాలుగు ప్రక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఒకటి కోతి బొమ్మ కాడ, రెండోది వడ్డెర కాలనీ కాడ, మూడోది సిద్దిపేట సత్యవా ఇంటి దగ్గర, నాలుగోది గాంధీ విగ్రహం వద్ద ఫీడ్ చేయడం జరిగిందన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గ్రామ ఉప సర్పంచ్ తాళ్లపల్లి పరిశ్రమలు గౌడ్ ను ఆ ఊరి ప్రజలు అభినందించారు.గ్రామంలో సీసీ కెమెరాలను బిగించినందుకు ఉపసర్పంచ్ తాళ్లపల్లి పరశురాములు గౌడ్, సాయిలు సర్పంచ్ కి ఘనపూర్ గ్రామం తరపున స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మురళీధర్ సేవలను మరువలేనివి




నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 (లోకల్ గైడ్):మురళీధర్ (జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, పి.వి.సి. సోన్) పదవి విరమణ సందర్భంగా నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీధర్ కి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన సేవా కాలంలో మురళీధర్ చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. పశుసంవర్ధక రంగంలో ఆయన అందించిన సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర ఐకోర్టు జోన్ -11 నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, సీఎం రేవంత్ రెడ్డి లు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్- భవన నిర్మాణా పనులకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి,జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ,జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై కోర్టు భవన నమూనా ఫోటో ప్రదర్శనను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ లు తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ రానున్న తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా సౌకర్యాలు అన్నీ ఒకే ప్రాంగణంలో సమగ్రంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ ఇక్కడ తన సొంత నిబంధనల ప్రకారం,



తన సొంత పరిధిలో పనిచేస్తుంది. మనం సిద్ధాంతం నుండి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందన్నారు. ఈ ఆడిటోరియంలో జిల్లా న్యాయవ్యవస్థ కోసం న్యాయ సదస్సు శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. నేర్చుకోవడం మానేసిన న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆపేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఈ సంప్రదాయాన్ని బలంగా, దృఢంగా సమర్థిస్తున్నానన్నారు. మూడు అంతస్తులలో రూపొందించిన సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. "సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదని, అది న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది పడుతుందన్నారు. భద్రపరిచి అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పును బలోపేతం చేస్తాయన్నారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వడం చూసి నేను సంతోషిస్తున్నాను అని తెలిపారు. ఆ చిత్తశుద్ధి, గంభీరత ప్రణాళికలోని మరో అంశంలో కూడా కనిపిస్తున్నాయి. సుస్థిరమైన మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారు. తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం భాగుందని సీజేఐ అన్నారు. కొత్త భవనం కోసం 100 ఎకరాలు కేటాయించడమే కాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ. 2,500 కోట్లకు పైగా మంజూరు చేసినందుకు ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 100 ఏళ్ల పాటు సేవలందించేలా రూపొందించబడిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేళ్లలో పూర్తవుతుందని వివరించారు. 2024లో శంకుస్థాపన జరిగిన జోన్-× పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, జోన్- ఒక న్యాయస్థానం అంత ముఖ్యమైనదిగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే 'న్యాయ దేవాలయం'గా కొత్త హైకోర్టు నిలుస్తుందని అన్నారు. సామాన్య పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయమని, అలాంటి పవిత్ర ప్రాంగణాన్ని నిర్మించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం చరిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు. రాబోయే వంద ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య పరస్పర గౌరవమే లక్ష్యంగా ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జోన్- పనులు శరవేగంగా సాగుతున్నాయని, నేడు శంకుస్థాపన చేసిన జోన్- నివాస సముదాయాలను కూడా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశంలోనే అత్యంత ఆధునిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సముదాయం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు. న్యాయవ్యవస్థ ఇచ్చే తీర్పులకే కాకుండా వారి అమూల్యమైన అభిప్రాయాలకు కూడా తమ ప్రభుత్వం అత్యున్నత విలువ ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ నగర కీర్తి కిరీటంలో మరో మణిహారంగా నిలిచే ఈ అద్భుత కట్టడం, భవిష్యత్ తరాలకు న్యాయ విజ్ఞాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, ప్రజలందరికీ త్వరితగతిన న్యాయం అందించే స్ఫూర్తిని బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ జి కర్ణన్, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఆర్డీవో రాజేంద్రనగర్ వెంకట్ రెడ్డి తహసిల్దార్ రాములు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\